


# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 23-7-2025 పేజీలు: 20





## అయోధ్య రాముడుతో వ్యాపారం.!

- పెట్టుబడి పెట్టాం అంతా యాపారమే ?
- గరుడ అయోధ్య రామ మందిర నమూనా ఆలయ నిర్వాహకుల వ్యాఖ్యలపై దుమారం
- శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహణపై ఆరోపణలు
- ఆరోపణల నుంచి తప్పించుకునే ప్రయత్నం
- వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు ప్రెస్ మీట్
- మీడియా ప్రతినిధులపై పిఆర్వో చిందులు
- విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు దాటవేత
- దేవుని బూచి చూపించి వ్యాపారం చేస్తున్న నిర్వాహకులు
- విశాఖ సంస్కృతి కి తూట్లు
- నిద్రపోతున్న రాష్ట్ర యంత్రాంగం



2వ పేజీలో

కనకమహాలక్ష్మికి

## అష్టదళ పద్మారాధన



**విశాఖపట్నం మేజర్ న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అమ్మవారికి అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 స్వర్ణపుష్పాలతో పూజించారు. ఉభయ దాతలు చేతుల మీదుగా అష్టాదళ పద్మారాధనను ఆలయ వేద పండితులు శాస్త్రోక్తముగా జరిపారు. అలాగే ఉదయ మధ్యాహ్న సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభి షేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్, సేఫ్టీ ఆడిట్లు

## క్రమం తప్పకుండా నిర్వహించాలి



భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పటిష్ట చర్యలు చేపట్టాలి

2వ పేజీలో

క్రైసిస్ మేనేజ్మెంట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



2వ పేజీలో

ఆగస్టు 15 నుండి మహిళలకు

## ఉచిత బస్సు ప్రయాణం

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి



8వ పేజీలో

వైద్యాధికారులు వసతి గృహాలను

## విధిగా సందర్శించాలి

పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

## ఆదర్శనీయుడు ఆనంద్ గజపతిరాజు

పుస్తకావిష్కరణ సభలో ఎమ్మెల్యే గంటా



7వ పేజీలో

## పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్, సేఫ్టీ ఆడిట్లు

# క్రమం తప్పకుండా నిర్వహించాలి

**విశాఖపట్నం, జూలై 22, మేజర్ న్యూస్:** పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలని, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించి కార్మికులను, ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను, పరిశ్రమల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో మంగళవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారులు, పరిశ్రమల నిర్వాహకులతో కూడిన జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల్లో పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పించుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పించాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని, పీపీఈ కిట్లు అందజేయాలని ఆదేశించారు. కంపెనీల్లో తరచూ సేఫ్టీ ఆడిట్లు చేపట్టాలని, పైప్ లైన్లు, విద్యుత్ వైరింగ్, ఇతర పరికరాలను తనిఖీ చేయాలని సూచించారు. ఆఫ్ సైట్, ఆన్ సైట్ ఎమెర్జెన్సీ ప్లాన్ ఎల్లప్పుడూ సిద్ధం చేసుకొని ఉంచుకోవాలని చెప్పారు. కార్మికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలకు కలెక్టర్ సూచించారు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు, ప్రజల ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్మికులకు పీపీఈ కిట్లు, శిక్షణ ఇవ్వటంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలా అయితే ప్రమాదాల నుంచి స్వీయ రక్షణ పొందవచ్చని కలెక్టర్ హితవు పలికారు. ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేష్, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాధుర్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, డీఎఫ్వో, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్., పోలీసు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, పరిశ్రమల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుండి మహిళలకు

# ఉచిత బస్సు ప్రయాణం

**గాజువాక, జూలై 22, మేజర్ న్యూస్:** గత ప్రభుత్వము ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని కుట్రలు, కుతంత్రాలకు కక్ష సాధింపుకు పాల్పడిందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గాజువాక 70 వ వార్డు డ్రైవర్స్ కాలనీలో మంగళవారం సు పరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తుందని తెలిపారు ఆగస్టు 15వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు,వార్డు అధ్యక్షులు చట్టి గోపి,కార్యదర్శి కోయిలాడ శంకర రావు,బొడ్డేటి రమణ, నియోజవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, మొల్లి ల్లి ముత్యాల నాయుడు, రౌతు శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు విజయ కుమార్, బిజెపి నాయకులు కృష్ణంరాజు జనసేన వార్డ్ ఇన్చార్జ్ మురళిదేవి, పిబిఎల్ మూర్తి,పి ఎం ఎల్ నాయుడు,తుంపాల రమేష్, అయినంపూడి వేణు,టి వెంకటలక్ష్మి,సత్యవతి, కనకేశ్వరి నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయోధ్య రాముడుతో వ్యాపారం.!

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**




విశాఖ బీచ్ లో ఏర్పాటుచేసిన శ్రీ గరుడ అయోధ్య రామమందిర నమూనా ఆలయ నిర్వహకుల తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. దేవుని పేరు చెప్పుకొని తాము పెట్టిన పెట్టుబడికి మూడింతలు లాభం ఆర్జించాలని ఆకాంక్షతో వారు చేస్తున్న దోపిడీ పై విమర్శలు వస్తున్నాయి.

సనాతన ధర్మాన్ని ప్రజలలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఈ నమూనా ఆలయం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెప్పుకోవడం జరిగింది. మరి దేవుడి పేరు చెప్పుకొని టికెట్ పెట్టి ప్రజల నుంచి దోపిడీకి పాల్పడటం కూడా భక్తులు మండిపడుతున్నారు.ఇదెలా దైవ సేవ అవుతుంది. ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తేనే వారి సంకల్పించిన లక్ష్యం నెరవేరుతుంది. కానీ అలా చేయలేదు.

సుమారు రెండు నెలలపాటు ఈ నమూనా ఆలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. లోపలికి ఎంట్రీ ఫీజు 50 రూపాయలు నిర్ణయించారు. సరే అనే అక్కడితో సరి పెట్టుకోకుండా దేవుడి పేరు చెప్పుకొని మరింత డబ్బు సంపాదించాలనే అత్యాశతో భద్రాచలం దేవస్థానం అస్తాన పండితుల ఆధ్వర్యంలో ఈనెల 29న నమూనా ఆలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు చెప్పుకోవడం జరిగింది. అంతటితో ఆగకుండా ఒక వీడియో తయారుచేసి ఆ వీడియోను ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం జరిగింది. అంతేనా అంటే ఇంకా చాలా ఉంది.ఈ కళ్యాణంలో పాల్గొనే చెల్లించవలసి ఉంటుందని తెలియజేస్తూ రసీదులు కూడా రెడీ చేశారు. అంతేకాదు వేలాదిమంది ప్రజల నుంచి దేవుడి పేరు చెప్పి అడ్డుగోలుగా డబ్బులు వసూలు చేశారు. భద్రాచల దేవస్థానం స్పందించి నమూనా ఆలయ నిర్వహకులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ అనుమతి లేకుండా భద్రాచలం పండితులు చేత సీతారాములు కళ్యాణం నిర్వహిస్తామని ఇలా ప్రచారం చేసుకుంటున్నారు అంటూ స్వయంగా భద్రాచలం దేవస్థానం నిర్వహణ అధికారి మండిపడ్డారు. అక్కడితో ఆగకుండా విశాఖ 3 టౌన్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. సీతారాముల కళ్యాణం నిర్వహణపై వస్తున్న విమర్శలు, వివాదాలు నేపథ్యంలో నిర్వాహకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు.

### వివాదంపై స్పందించిన నిర్వహకులు..

భద్రాచలం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రమాదేవి విశాఖపట్నం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై శ్రీ గరుడ అయోధ్య రామ మందిరం నమూనా ఆలయ నిర్వహకులు స్పందించారు. దీనిపై వివరణ ఇచ్చేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో తమ తప్పు ఏమీ లేదంటూ చెప్పే ప్రయత్నం చేశారు.నిర్వహకులు కొండవీటి రామలింగేశ్వర శర్మ,వంగలపూడి దుర్గా ప్రసాద్ లు మాట్లాడుతూ ఈ నెల 29వ తేదిన ఆ నమూనా ఆలయంలో కళ్యాణమహోత్సవం నిర్వహించాలని కమిటి నిర్ణయించిందని చెప్పారు. అయితే కళ్యాణమహోత్సవం కి భద్రాచలం ఆస్థానం పండితులు హాజరవుతారని కొంతమంది భద్రాచలం ఆలయం అధికారులకు సమాచారం ఇవ్వడం వివాదంగా మారిందన్నారు. భద్రాచలం దేవస్థానం అధికారి రమాదేవి విశాఖ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. తాము కూడా వారికి వివరణ ఇవ్వడం జరిగిందన్నారు అయినప్పటికీ ఇక్కడి దేవాదాయ,ధర్మాదాయ శాఖ అధికారులు పోలీసు కేసు పెట్టారని తెలిసిందని చెప్పారు.దీనికి సంబంధించి పూర్తి వివరణ పోలీసు అధికారులకు ఇస్తామని పేర్కొన్నారు. అయోధ్య వెళ్లలేని వారికోసం నమూనా ఆలయంతో బీచ్ రోడ్డులో ఏర్పాటు చేయడం జరిగింధన్నారు. గత నెల 28 వ తేదీ నుంచి ఈ నమూనా ఆలయంలో ప్రజలు బాల రాముడ్ని సందర్శించుకుంటున్నారని చెప్పారు.

### విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వెను తిరిగిన నిర్వహకులు..

దేముడు పేరుతో వ్యాపారం చేయడం సరి కాదంటూ మీడియా సమావేశంలో కొందరు విలేకరులు అడిగిన ప్రశ్నలకు నమూనా ఆలయ నిర్వహకులు మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఈ నమూనా ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపిన నిర్వాహకులు ఉచితంగా భక్తులను ఎందుకు లోపలికి రానివ్వడం లేదంటూ ప్రశ్నించారు. ఎంట్రీ ఫీజు ఎందుకు పెట్టవలసి వచ్చిందని నిలదీశారు. భద్రాచలం దేవస్థానం అనుమతులు లేకుండా ఆ దేవస్థానం పండితులు ఇక్కడ నిర్వహించే సీతారాముల కల్యాణానికి హాజరవుతున్నట్లు ఎందుకు అబద్ధపు



ప్రచారాలు చేశారంటూ కడిగిపారేశారు. విశాఖ గరుడ అయోధ్య రామ మందిరం పేరుతో దోపిడీ చేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బ తీసారంటూ నిర్వాహకులను నిలదీశారు. అలాగే ప్రసాదాల పేరుతో భారీ దోపిడీ చేస్తున్నారని, అడుగడుగునా రాముడు కి అవమానం చేసేలా నిర్వాహకులు ప్రవర్తిస్తున్నారు అంటూ మండిపడ్డారు.ఈ మీడియా సమావేశంలో విలేకరుల అడిగిన ప్రశ్నలకుసరైన జవాబులు చెప్పలేక నిర్వాహకులు మీడియా సమావేశం నుంచి వెనదిరిగారు

### మీడియాపై పిఆర్ఓ చిందులు..

వాస్తవాలను నిలదీసి అడుగుతున్న మీడియా ప్రతినిధులపై నమూనా ఆలయ కమిటీ పిఆర్ఓ చిందులు తొక్కారు. మీడియా సమావేశంలోనే విలేకరులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి విషయాన్ని మీడియా కాంట్రవర్సీ చేస్తుందంటూ ఆవేశపడ్డారు. మీడియా ప్రతినిధులు కూడా సదరు పి ఆర్ ఓ కి గట్టిగానే సమాధానం చెప్పారు.తమపై వస్తున్న ఆరోపణలు అలాగే విమర్శలు, వివాదాల నేపథ్యంలో వివరణ ఇచ్చేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేసి విలేకరులు పిలిపించి తిరిగి ఆ విలేకరులపై చిందులు వేయడం సరికాదు అంటూ పలువురు మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు.

### నిర్వాహకులు పై కేసులు పెట్టాలి..

దేవుడు పేరుతో దోపిడీ చేస్తు ప్రజలు నుండి కాసుల వసూళ్లు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ప్రజలు సీపీ కి విజ్ఞప్తి చేస్తున్నారు.వాస్తవానికి పూజల పేరుతో దోపిడీ బాగోతం వెలుగు చూస్తే,అక్కడ ఆలయంలో అడుగడుగునా దోపిడీ నే అని భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దైవ భక్తి ఉంటే తమ సొంత ఖర్చులతో సీతారాముల కళ్యాణం నిర్వహించాలి కానీ పెట్టిన పెట్టుబడి మూడింతలు పెరిగేలా భక్తుల నుంచి మూడేసి వేలు వసూలు చేస్తూ వ్యాపారం చేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. నిర్వాహకులు చేస్తున్న దందా స్పష్టంగా కనిపిస్తుందని అంటున్నారు.తమపై వస్తున్న ఆరోపణల నుంచి నిర్వాహకులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని భక్తులు పేర్కొంటున్నారు. నిర్వాహకులపై తప్పనిసరి కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సీఎస్సార్ సాయంతో ఆసుపత్రులు, వసతి గృహాల అభివృద్ధి: కలెక్టర్



**విశాఖపట్నం, జూలై 22, మేజర్ న్యూస్:** కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్సార్) నిధుల సాయంతో జిల్లాలోని ఆసుపత్రులు, సంక్షేమ హాస్టళ్ల వసతి గృహాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను ప్రతిపాదనలు రూపొందించి త్వరితగతిన సమర్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ప్రజలకు మరింత నాణ్యమైన రీతిలో సేవలందించేందుకు గాను భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని, ప్రాథమిక అవసరాలను గుర్తించి నివేదించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, విద్యా, సంక్షేమ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశమైన ఆయన సీఎస్సార్ నిధుల వినియోగం, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలపై సూక్ష్మంగా సమీక్షించారు. ప్రజలకు తక్షణమే సమకూర్చాల్సిన, అత్యవసరమైన సేవలకు సంబంధించిన నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో డీఎం&హెచ్వో, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్, చెస్ట్ ఆసుపత్రి, మెంటల్ కేర్, ప్రభుత్వ కంటి ఆసుపత్రి, విక్టోరియా, ఈఎన్టీ, ఆర్సీడీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు వివిధ అంశాలపై కలెక్టర్ కు నివేదించారు. ప్రహరీలు, ల్యాబ్లు, ఫ్లాట్ ఫారంలు, ర్యాంపులు, తాగునీటి వసతి కల్పించాల్సి ఉందని విన్నవించారు. హైడ్రాలిక్ ఆపరేషన్ టేబుళ్లు, ఎల్.ఈ.డి. లైట్లు, లిఫ్టులు, పవర్ బ్యాక్ సిస్టం, సీసీటీవీ కెమెరాలు, రోడ్లు, పార్కింగ్ షెడ్లు, ఆర్వో ప్లాంట్లు, ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చాల్సి ఉందని పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత విద్యాశాఖల అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు మాట్లాడుతూ వసతి గృహాల్లో ప్రత్యేక తర్ఫీదు ఇచ్చేందుకు, బేసిక్స్ నేర్పించేందుకు ప్రత్యేక ట్యూటర్లను నియమించాలని, క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. మీటింగు హాళ్లు, మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు, బాలికల వసతి గృహాల్లో సీసీటీవీలు, కొన్ని వసతి గృహాల్లో చపాతీ మేకర్లు కావాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మరమ్మతులు చేపట్టాల్సి ఉందని కలెక్టర్ కు నివేదించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్య సాధనలో వైద్య రంగ అధికారులు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ నిర్దేశించారు.




## ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు ఖర్చు ఆదా...



**కశింకోట, జూలై 22 మేజర్‌న్యూస్:** రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి సాగు ఖర్చు తగ్గించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి స్వప్న అన్నారు.మంగళవారం మండలంలోని చరకం,తీడ గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి స్వప్న మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానం రైతులు అవలంబించాలన్నారు. పొలంలో చెరకు,బొప్పాయి, అరటి పొలంలో దశపర్ని కషాయం,అగ్నాస్త్రం, మీనామృతం స్ప్రే చేయించారు.కషాయాలు, పలు రకాల పండ్ల మొక్కలను పరిశీలించారు.రైతులంతా ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంభించి, ఖర్చు తగ్గించుకోవాలన్నారు.చెరకం తీడా గ్రామాల్లో వరి నారు మడులు పరిశీలన అనంతరం జింక్ లోపం ఉందని బి.ఆర్.సి సెంటర్ నిర్వాహకులు అరుణను అడిగి పేడ మూత్రం ఇంగువ ద్రవణం కొట్టాలని రైతులకు వ్యవసాయశాఖ అధికారి తెలియచేసారు. కార్యక్రమంలో సుందరయ్యపేట ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం నిర్వాహకురాలు కుంద్రాపు అరుణ,మండల ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్ అప్పారావు,వ్యవసాయశాఖ సిబ్బంది వీ.ఏ కిషోర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారి చతుర్ధ వార్షికోత్సవానికి భారీ ఏర్పాట్లు



**పరవాడ, జూలై 22, మేజర్‌న్యూస్:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ రాంకీ కమర్షియల్ హబ్ సమీపంలో ఉన్న శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య, శ్రీ చక్ర సహిత రాజరాజేశ్వరి అమ్మవారి చతుర్ధ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు మంగళవారం విడుదల చేసిన ఆహ్వాన పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుండి 27 వరకు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరిస్తున్నారు. ఆలయాన్ని కొత్త రంగులతో, విద్యుత్ దీపాలతోను, వివిధ రకాల పుష్పాలతో అమ్మవారి ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు తెలిపారు.25 న అనగా శుక్రవారం ఉదయం 9:10 నిమిషాలకు ఆలయ ప్రదక్షిణ, గోపూజ, భూత బలి, యాగశాల ప్రవేశం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచ గవ్యారాధన, రిత్విక్ వరుణలు, దీక్షారాధన, మార్జనలు, అస్త్ర రాజార్చన, ప్రధాన కుంభావాహన వంటి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.26న శనివారం ఉదయం 8 గంటల నుండి గవ్యాంత మార్జనలు, పున పూజలు, వాస్తు మండపారాధన, వాస్తు బలి, వాస్తు హెూమం, అష్టోత్తర కలసారాధన, శ్రీ చక్రార్చన పూజలు అదేరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు ఉదకశాంతి, చండీ హెూమం, కళా హెూమాలు, మూల మంత్ర హెూమాలు, ఖడ్గమాల హెూమం, నీరాజన మంత్ర పుష్పములు, చతుర్వేది స్వస్తి ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చివర రోజు 27 ఆదివారం ఉదయం 7:30 గంటలకు గవ్యాంత మార్జనలు, పునః పూజలు, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష ద్రవ్య పూర్వక అష్టోత్తర కళాభిషేకం, విశేష అలంకరణ, మహా పూర్ణాహుతి, ఆలయ శిఖరానికి కుంభాభిషేకం, గోదృష్టి, అమ్మవారికి కుంకుమ పూజ, తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, ఫార్మాసిటీలోని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు, కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి చతుర్ధ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

## కాలుష్య నియంత్రణ, ఎక్సైజ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

**పరవాడ, జూలై 22, మేజర్‌న్యూస్:** కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఉద్యోగాలు సక్రమంగా చేయడం లేదని అంటూ ఎమ్మెల్యే పంచకర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పరవాడ సర్పంచ్ ప్రైవేటు కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ అక్రమ మద్యం తయారీ అమ్మకం వంటి విషయాలలో చూసి చూడనట్లు పోవడంతో కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదముషి డివాడ రోడ్డు లో భారీ వాహనాలు అనుమతించవద్దని తాను ఇదివరకే ఆర్ అండ్ బి అధికారులకు సూచించానని అయినప్పటికీ అదే రహదారిలో భారీ వాహనాలు అనుమతించవద్దని కోరినప్పటికిని అధికారులు పట్టించుకోలేదని అన్నారు. తీవ్ర వాయు కాలుష్యం వెదజల్లుతున్న బొగ్గు ప్లేఎష్ ,లారీలను పూర్తి గా తార్పాలెన్ కప్పుకుని రోడ్డుపై ప్రయాణించాలని వాటి ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అధికారులకు, ట్రాన్స్పోర్ట్ యజమానులకు తాను ఎన్నిసార్లు సూచించిన వారు తీరు మారడం లేదని ప్రజలతో కలిసి వీటిపై పోరాటానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు .ఫార్మా పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా పరిశ్రమల యాజమాన్యాలు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాయని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత సంవత్సరం పాటు వేచి చూశానని అయినప్పటికిని ఫార్మా, సింహాద్రి ఎన్టిపిసి,పరిశ్రమల యాజమాన్యం ల తీరు లో మార్పు రాలేదని అన్నారు . పరిశ్రమల కారణంగా కాలుష్యాన్ని భరిస్తున్న స్థానికులను కాదని బయటి వారికి



ఉద్యోగాలు ఇవ్వడంతో స్థానికులు ఉద్యోగ ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని దీని విషయమై కూడా ఇకపై పరిశ్రమ యాజమాన్యాలు తీరును బహిరంగంగా ప్రశ్నించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. పరవాడలో నకిలీ మద్యం వెలుగు చూసిన సంఘటనలో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వీటిని మానుకోవాలని అంటూ అక్రమ మద్యం తయారీదారులను కఠినముగా శిక్షించాలని ఎక్సేంజ్ అధికారులను ఇప్పటికే కోరానని అంటూ అక్రమ మద్యం అమ్మకాలు నిలుపుదల చేసి శాంతిభద్రతలకు విఘాతం కలవకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ డిపార్ట్మెంట్ పై కూడా ఉందని అన్నారు. ఎక్స్చేంజ్ అధికారుల తీరు బాగోలేకపోతే పోలీస్ అధికారులు అయినా సరే కనీసం అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలని కోరుతున్నానని అన్నారు. పెందుర్తి నియోజకవర్గం వివిధ డిపార్ట్మెంట్ల అధికారుల తీరు మార్చుకోమని పలుమార్లు చెప్పిన వారి పనితీరు మామూలుగానే ఉందని ఇకపై ప్రతి డిపార్ట్మెంట్ విషయంలో కూడా కఠినంగా వ్యవహరించి ఉన్నామని అన్నారు.

## ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

### : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జూలై 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురంలో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో కోర్ కమిటి సభ్యులతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలతో మాట్లాడుతూ తనను నమ్ముకుని ఉన్న ప్రతీ కార్యకర్తకు వారి వెన్నంటే ఉండి ముందుకు తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చారు.దూకుడు స్వభావం ఉండటం వలనే అనేక ఆటు పోటులను ఎదుర్కొని ఎమ్మెల్యేగా గెలిచాను కానీ, యలమంచిలి నియోజకవర్గంలో కొంతమంది వారి వారి వ్యూహాలు, వారి దగ్గరున్న మూలాలతో,అధికారంతో 100 సంవత్సరాలు పాటూ వారే రాజకీయాలు చేయాలనుకుంటారు.అలాంటి వారిని కూడా ఎదుర్కొని అధికారం సాధించామన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలవడానికి కారణం నా కృషి, పట్టుదల ఎంత ఉందో అంతకన్నా నా కార్యకర్తలకు నా మీద ఉన్న అభిమానం ఎక్కువగా ఉండటం వలన మాత్రమే నేను ఈరోజు ఈస్థాయికి రాగలిగానన్నారు.

ఎప్పుడైనా కార్యకర్తకు ఏదైనా పనిమీద నా వద్దకు వచ్చినప్పుడు ఆగు అన్నాను అంటే ఆ పని చేయను అని అర్థం కాదని, కాస్త సమయం తీసుకుని, ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశ్యం మాత్రమేనని తెలియజేశారు.అదే విధంగా నియోజకవర్గంలో ఒకరి వద్దే అధికారం ఉంచుకోవాలని చాలా ఆశలు పడుతున్న సందర్భాలలో మనం అధికారాన్ని చేజిక్కించుకున్నామని,అదే ఆశయంతో ప్రతీ కార్యకర్తకు తాను కుటుంబ సభ్యుడిగా ఉంటానన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జులై 24న విడుదలవుతున్నందున సినిమాను ప్రతీ ఒక్కరూ చూసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## యువత ఉపాధికి యూనిట్లు నెలకొల్పండి

### - రాష్ట్ర మంత్రి సవిత



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 22, మేజర్‌న్యూస్:** ఖాదీ గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా యువతకు ఉపాధి కల్పనకు సబ్సిడీ రుణాలతో కూడిన యూనిట్లు నెలకొల్పాలని మంత్రి సవిత ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా ఏర్పాటు చేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి స్థానిక ఎమ్మెల్యేలకు తెలియజేయాలన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వ అవకాశాలను అత్యధిక మంది యువతకు వినియోగించుకునే అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శ్రీదేవి, ఖాదీ గ్రామీణాభివృద్ధి బోర్డు ఏడీ పద్మ, లేపాక్షి మేనేజర్ కార్తీక్, ఆప్కో మేనేజర్ రమణమూర్తి, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్ వెంకటేశ్వర్లు, బీసీ కార్పొరేషన్ ఉండీ పెంటోజీరావు, చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి ఆర్వీ మురళీకృష్ణ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల ప్రిన్సిపాల్‌ని
# అభినందించిన కలెక్టర్ అంబేద్కర్



**లక్కవరపుకోట, జూలై 22, మేజర్ న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రం గా పని చేస్తున్న మహాత్మా జ్యోతి బా పూలే భి సి బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ని 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థినీలు 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ ఆర్ జె డి విజయ్ భాస్కర్ డీఈవో మాణిక్యం నాయుడు లు మంగళవారం నాడు విజయనగ రములోజిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ని అభినందించి మెమెంటో తో బహుకరించడం జరిగింది అని ప్రిన్సిపాల్ విలేకర్లకి తెలిపారు ఆలాగే ఈ కార్యక్రమం ద్వారా జిల్లా లో శత శాతం రిజల్ట్స్ తెచ్చుకున్న అన్ని పాఠశాలల ఎచ్ ఎం లను సన్మానించారు అని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు ద్వారా అభినందనలు అందుకోవడం సంతోషం గా ఉందని ఈ అభినందనలు నా ఒక్కడికె చెందవు అని 100% రిజల్ట్స్ కోసం విద్యార్థులకు చక్కగా పాఠాలు చెప్పిన తోటి ఉపాధ్యాయనీలకు మంచి మార్క్స్ తెచ్చుకున్న విద్యార్థినిలకు కూడా చెందుతాయి అని ఈ సత్కారం ద్వారా తమ పై మరింత భాద్యత పెరిగింది అని వచ్చే ఏడాది కూడా మంచి రిజల్ట్స్ కోసం సిబ్బంది అందరం సమిష్టి కృషి చేస్తాము అని తెలిపారు.

## వెంగళరాయ సాగర్ కాలువను సందర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూలై 22, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం సిహెచ్. బొడ్డవలస గ్రామంలో గల వెంగళరాయసాగర్ కాలువను రైతులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) సందర్శిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ రైతులకు అత్యంత కీలకమైన సాగునీటి వ్యవస్థపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. వెంగళరాయ సాగర్ కాలువలో కలుపుమొక్కల కారణంగా దిగువ పొలాలకు సాగునీటి సరఫరా సమస్య కలుగుతుందని, తక్షణమే వాటిని తొలగించి పంట పొలాలకు సాగునీరు అందేలా చూడాలని గోపాలరాయుడుపేట ఛానల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రామారావు మరియు పాతబొబ్బిలి ఛానల్ కమిటీ చైర్మన్ వాసిరెడ్డి సత్యనారాయణ కి సూచించగా, వారు ప్రభుత్వ సహకారంతో కాలువలో పూడికలు మరియు కలుపుమొక్కలను తొలగించారు. ఇప్పుడు కాలువలో ఎటువంటి అడ్డంకులు లేనందున సాగునీటి సమస్యలు తగ్గినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ వెన్నెల నాగరాజు, గోపాలరాయుడుపేట ఛానల్ కమిటీ చైర్మన్ శ్రీ నాగిరెడ్డి రామారావు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్థిక అక్షరాస్యత అందరికీ ఉపయోగకరం



**నెల్లిమర్ల, జూలై 22, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన ఉండాలని పలువురు బ్యాంకర్లు తెలియజేశారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రవణ్, డిసిసిబి బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మూర్తి నాయుడు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ శ్రవణ్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఇలాంటి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని, అందుకు సంస్థకు అభినందనలు తెలిపారు. విద్యార్థి దశలోనే ఇటువంటి కార్యక్రమాల పట్ల అవగాహన పెంచుకుంటే రాబోవు తరంలో ఆర్థికంగా బలంగా ఉండగలమని చెప్పారు. భారతీయ స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్ మూర్తినాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని అంశాలను బోధించారని ప్రస్తుతకాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని వాటి పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలన్నది చక్కగా రిసోర్స్ పర్సన్స్, ట్రైనర్స్ వివరించారన్నారు. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, డిపాజిట్లు, డిపాజిట్ ఖాతాల గురించి రిసోర్స్ పర్సన్ హరిబాబు, బ్యాంకు ఖాతా తెరవడం, లావాదేవీలు నిర్వహించడం, బ్యాంకు పట్ల అవగాహన పెంచడం గురించి మరొక రిసోర్స్ పర్సన్ ఫణికుమార్, సైబర్ నేరాల గురించి, బీమా సౌకర్యం గురించి, డిజిటల్ పేమెంట్స్ గురించి ట్రైనర్స్ సీతారామ్, శ్రవణ్ వివరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

## మానవత్వానికి మరో రూపమే మాతృభూమి సేవా సంఘం



**మెంటాడ, జూలై 22, మేజర్ న్యూస్:** మెంటాడ మండలం పెద మేడపల్లి గ్రామానికి చెందిన కలగట్ల విజయ్ బతుకు తెరువు కోసం విశాఖపట్నం వెళ్లి కూలీ పనులు చేస్తుండగా దురదృష్టవశాత్తు మెదడులో రక్త శ్రావణం వలన పక్షవాతం రావడంతో ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న విషయం మాతృభూమి సేవా సంఘం మెంటాడ మండల ఇంచార్జ్ సిరిపురం జగదీష్ తెలియజేయడంతో మాతృభూమి సేవా సంఘం దాతల సహాయంతో హాస్పిటల్ కి వెళ్లి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో ఎవరు వైద్యం, విద్య పరంగా ఇబ్బందులలో ఉన్నారు అని తెలిసిన మాతృభూమి సేవా సంఘం మానవత్వంతో ఆదుకుంటున్నారు అని అన్నారు మాతృభూమి సేవా సంఘం మెంటాడ మండల ఇంచార్జ్ జగదీష్ మాట్లాడుతూ ఇటువంటి సంఘంలో యువత ఎక్కువగా పాల్గొని సంఘం బలోపేతం కోసం పని చేస్తే సంఘ సమాజ అభివృద్ధికి సంఘం పనిచేస్తుందని అని అన్నారు ఈ సందర్భంగా బాధితుడు విజయ్ తమ్ముడు కృష్ణ మాట్లాడుతూ మా అన్నయ్యకు కష్టం వచ్చిందని తెలియగానే మానవత్వంతో ఆర్థిక సహాయం చేసిన పెద మేడపల్లి గ్రామస్తులకు మరియు మాతృభూమి సేవా సంఘం కుటుంబ సభ్యులకు మరియు యూత్ అండ్ ఎంప్లాయిస్ గ్రూప్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో వాళ్లే వెంకటరమణ, వడ్డీ ఈసాక్, విశ్వనాథ, తదితరులు పాల్గొన్నారు

## నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన




**నెల్లిమర్ల, జూలై 22, మేజర్ న్యూస్:** ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నెల్లిమర్ల నగరపంచాయతీ పరధి థామస్ పేటలో 15వ వార్డు కౌన్సిలర్ కళ్యాణం సత్యనారాయణ, థామస్ పేట యూత్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. విజయనగరం పుష్పగిరి కంటి అసుపత్రి వైద్యులు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరమైన రోగులకు పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయనున్నట్లు చెప్పారు. కౌన్సిలర్ సత్యనారాయణ తెలిపారు. రోగులకు ఉచిత రావణా సౌకర్యంతో పాటు ఉచిత భోజన వసతి కూడా కల్పించనున్నట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రామభద్రపురం, జూలై 22, మేజర్ న్యూస్:** ఎండలుఎక్కువ ఉండటంతో పాటు వర్షాలు పడడంతో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నది కాచిన వేడినీళ్లను తాగడం భోజనం చేసే ముందు చేతులు కాళ్లు శుభ్రంగా కొనుక్కోవడం ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ అపర్ణ సూచించారుఅరికతోటతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు తనిఖీ నిర్వహించారు వర్షాలు పడడంతో గిరిజనగ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండముందు చర్యలుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు ఆశా వర్కర్లు ఏఎన్ఎం ద్వారా జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అని తెలిపారు అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు






## తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు

### ఫలించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషి



**శ్రీకాకుళం ,జూలై 22, మేజర్‌న్యూస్:** తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూపాయలు సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూపాయలు చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ ను కలసి తోతాపూరి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సిడి నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి అచ్చెన్నాయుడు అభ్యర్ధనని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం పట్ల తోతాపూరి మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మామిడి రైతుల నష్టం రాకూడదని ముందుగానే గ్రహించి కేజీ మామిడిని 12 రూ లకు కొనుగొలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీ మామిడికి 4 రూ సబ్సిడీని అందచేశామని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన ధరను మామిడి రైతులకు ఏపీ ప్రభుత్వం అందచేసిందని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ లకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులకు నియామక పత్రాలు



**పలాస, జూలై 22, మేజర్‌న్యూస్:** పలాస మండలం బొడ్డపాడు వద్ద నూతనం గా ప్రారంభం కాబోతున్న ఎలెక్ట్రిక్ సబ్ స్టేషన్ కి షిఫ్ట్ ఆపరేటర్ లకు నియామక పత్రాలను పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం సాయంత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను అన్ని విధాలుగా ప్రోత్సించేందుకు సహాయ సహకారాలు అందజేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులకు సిర్ల నవీన్,రుద్రపంక్తి కుమార్ స్వామి,సవర రవి వర్మ,జామి సత్యనారాయణ లకు నియమ పత్రాలను ఎమ్మెల్యే గౌతు శిరీష అందజేశారు.

## మండల స్థాయి నుంచి సమన్వయం తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, జూలై 22, మేజర్‌న్యూస్:** వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రతా పనుల్లో నిర్లక్ష్యం చూపిన గార, హీరమండల ఎంపీడీవోలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సీజన్ కాబట్టి పనులపై నిర్లక్ష్యం అస్సలు సహించం, పరిశుభ్రత పనులు సక్రమంగా లేకుంటే తగిన చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ కఠిన హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు, సిబ్బందితో జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలని స్పష్టం చేశారు.

పీఆర్జీఎస్, కోర్టు కేసులు, ఎరువుల పంపిణీ, పి-4 సర్వే పురోగతి వంటి అంశాలపై విపులంగా సమీక్ష చేసిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారం ఫాస్ట్ ట్రాక్‌లో ఉండాలి. కోర్టు కేసులపై సకాలంలో స్పందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి సానుకూల దృక్పథం ఉండేలా ప్రతి స్థాయిలోనూ సమీక్ష జరగాలన్నారు. ముఖ్యంగా నీటి నాణ్యత పరీక్షలు, కాల్వల శుభ్రత, హాస్టళ్ల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తే అధికారులు స్వయంగా బాధ్యత వహించాలని హెచ్చరించారు.

ఎరువుల పంపిణీలో అలసత్వం పనికిరాదని, కొరత అనే పదం వినిపించకూడదని స్పష్టం చేశారు. ఎరువుల సరఫరాపై రోజూ వారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఎంజి ఎన్‌ఆర్జిఇజిఎస్ కింద తుప్పల తొలగింపు, రోడ్ల వెంట మొక్కల నాటకం వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి- ఫోర్ సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, బంగారు కుటుంబాలను యాప్ లో నమోదు చేయడం, మార్గదర్శిల గుర్తింపు ఈ నెలాఖరకు పూర్తి కావాల్సి ఉందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు బి. పద్మావతి, జయదేవి, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## చంద్రబాబును గెలిపించి..

# ప్రజలు ఓడిపోయారు

### - పోలాకి జడ్పీటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** చంద్రబాబును గెలిపించి రాష్ట్ర ప్రజలు ఓడిపోయారని.. ఇప్పుడిప్పుడే తామంతా మోసపోయామని బాధపడుతున్నారని నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు, పోలాకి జడ్పీటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నరసన్నపేట మండలం పారశెల్లి, తెలగవలస, చెన్నాపురం పంచాయతీల్లో బాబు షూరిటీ... మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. చంద్రబాబు ప్రతిసారి ఎన్నికల ముందు మాయ మాటలు... బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం.. ఎన్నికలు అయిపోయినాక ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కేయడం ఆయనకు సాధారణ విషయమేనని ఆయన చెప్పుకొచ్చారు. చంద్రబాబు నాయుడు బ్రతుకంతా మోసాలేనని... ప్రజలే మళ్లీమళ్లీ ఆయనను గెలిపించి మోసపోతున్నారని ఆయన ఆరోపించారు. మహిళలకు ఆడబిడ్డ నిధి ఇస్తానని చెప్పి.. ఇప్పటివరకు ఆ హామీ ఊసే లేదన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని చెప్పి యువతను మోసం చేశారని, ఖరీఫ్ కాలం ప్రారంభం అయినప్పటికీ రైతులకు ఇస్తామన్న అన్నదాత సుఖీభవ ఎప్పటి వరకు ఇవ్వలేదని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్ జడ్పీటిసి చింతు రామారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, స్థానిక సర్పంచులు ఆడంగి సూర్యనారాయణ, కొంక్యాన నరసింహమూర్తి, మండల కార్యవర్గ సభ్యులు పూలసారీ అప్పన్న, జిల్లా పార్టీ యువజన కార్యదర్శి పాగోటి గోవిందరావు, జిల్లా ప్రచార కార్యదర్శి బార్ల వేణుగోపాలరావు, మండల యూత్ కార్యదర్శి చింతల అసిరినాయుడు, సీనియర్ వైసిపి నాయకులు కనపల శేఖర్ రావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు యాబాజీ రమేష్ , వివిన్ పురం సర్పంచ్ పుట్ట ఆదిలక్ష్మి, చోడవరం నాయకులు అంపోలు వెంకటరమణ సుధ, ముద్దాడ పేట సర్పంచ్ బగ్గు సతీష్, ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలపై విజిలెన్స్ కేసు నమోదు చేయాలి

### -వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**ఆమదాలవలస, జూలై 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనలను విస్మరించి ఇసుక అక్రమ తవ్వకాలు ఎవరు చేసినా నేరమని, వారిపై విజిలెన్స్ కేసు నమోదు చేయాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన్ని కృష్ణదాస్ పేర్కొన్నారు. ఆమదాలవలస నిమ్మతోర్లడ నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపును మంగళవారం పరిశీలించారు. ఇటీవల ఇసుక మాఫియా దాడులు వల్ల గాయపడిన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు ఇసుక తవ్వకాలు జరుపుకోవడం సహజమని అయితే ఈ గ్రామంలో ర్యాంపు నిర్వాహకులు వాటిని పూర్తిగా విస్మరించి గ్రామసులకు అవసరమైన ప్రాంతాలను కూడా వదలకుండా తవ్వకాలు జరపడం మంచి పద్ధతి కాదని అన్నారు. ముఖ్యంగా నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు పేరుల తో ఇక్కడ జరుగుతున్న భారీ ఇసుక దోపిడీపై వారు తక్షణమే స్పందించాలని కృష్ణదాస్ డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపుల నిర్వహణ స్థానికులకు ఇవ్వకుండా మద్యం సిండికేట్లకు దారాదత్తం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నియోజవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి నాయకుల ఇసుక వ్యాపారంతో చెలరేగిపోతున్నారని ప్రశ్నించిన వ్యక్తులను గాయపరచడం దారుణమని అన్నారు. గ్రామస్తులు వారి అవసరాలను అనువైన ప్రదేశాలను కూడా ఆక్రమించి ఇసుక దందా జరుగుతున్నారని, ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తుల పై ఇసుక ర్యాంపు నిర్వాహకులు దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రశ్నించిన వ్యక్తులపై అర్ధరాత్రి పోలీసులు స్టేషన్లో ఉంచి వింత పోకడికి నిదర్శనమన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఇసుక దోపిడిపై రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విజిలెన్స్ కేసులను నమోదు చేయించి పూర్తి విచారణ అనంతరం ఇసకాసురులను కటకటాల వెనక్కి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, అత్తులూరి రవికాంత్, బొడ్డేపల్లి నాగరాజు, పున్నపురెడ్డి తవిటి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తంగుడబిల్లి హౌసింగ్ కాలనీలో మౌలిక సౌకర్యాలు

## : భీమిలి ఎమ్మెల్యే గంటా



**ఆనందపురం, జులై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని తంగుడుబిల్లిలో 690 ఎకరాల్లో నిర్మిస్తున్న మెగా హౌసింగ్ ప్రాజెక్టులో యుద్ధ ప్రాతిపదికన అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ప్రతిపాదిత 16,996 ఇళ్లలో ప్రస్తుతం 2,036 ఇళు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. తంగుడుబిల్లిలో హౌసింగ్ ను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కీలకమైన అన్ని వ్యవస్థల మాదిరిగా హౌసింగ్ ను కూడా జగన్మోహన్ రెడ్డి సర్వ నాశనం చేశారని విమర్శించారు. పేదలకు గూడు కల్పించాలన్న లక్ష్యం కంటే ల్యాండ్ పూలింగ్ పేరుతో వైసీపీ నాయకులకు దోచిపెట్టడం కోసమే పాలసీ విధానాన్ని రూపొందించారని దుయ్యబట్టారు. ఒక మున్సిపాలిటీ సరిపడా ప్రజలు నివాసం ఉండాల్సిన తంగుడబిల్లి హౌసింగ్ టౌన్ షిప్ లో మౌలిక సౌకర్యాల అంశాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో అర్హులున్నప్పటికీ 30 కిలో మీటర్ల దూరంలో ఉన్న విశాఖపట్నం నగరంలో నివాసముంటున్న వారికే ఇళ్లు కేటాయించడం విచిత్రంగా ఉందన్నారు. హౌసింగ్ పై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. టిడ్కో ఇళ్ల కోసం బ్యాంకు నుంచి రుణాలు తీసుకున్న లబ్ధిదారులు వాయిదాలు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉదాత్తాశయంతో నిర్మించిన టిడ్కో ఇళ్ల లక్ష్యానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే...లబ్ధిదారుల జాబితా నుంచి ఎంపిక చేసిన ముగ్గురితో ఎమ్మెల్యే గంటా ఫోన్ లో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణ నాణ్యత.. మౌలిక సదుపాయాలు కల్పిస్తే నివాసముంటారా.. నిర్మాణ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.. వంటి వివరాలను కనుక్కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తో మాట్లాడారు. వి.ఎం.ఆర్.డి.ఎ., జీవీఎంసీ, ఈపీడీసీఎల్ తదితర విభాగాల సమన్వయంతో యుద్ధప్రాతిపదికన హౌసింగ్ కాలనీలో కరెంట్.. రోడ్లు.. డ్రెయిన్లు.. మంచినీరు.. వంటి అత్యవసర సదుపాయాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్టర్ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం.ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న సమయంలో కనీస బాధ్యత లేకుండా గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతపై పలువురు ఫిర్యాదు చేశారన్నారు. ఇక్కడ పనుల విషయంలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూరిబాబు, ఎమ్మార్వో ఎస్.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగులు కరపత్రాలు పంపిణీ



**ఆరిలోవ, జూలై 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకుని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పొత్రకాండ ధర్మారావు , ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ ,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి ,మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , యూనిట్ ఇంచార్జ్ సోనాపురం సుధాకర్ ,బూత్ కన్వీనర్స్ ఓశెట్టి పైడిరాజు, నెల్లి అప్పారావు,మహాపాత్రో గోపి కృష్ణ బలస రమా, తదితరులు పాల్గున్నారు.

## యోగాసనా పోటీలకు ఆహ్వానం



**ఆరిలోవ, జూలై 22, మేజర్‌న్యూస్:** వచ్చే నెల 3న జిల్లాస్థాయి యోగాసనా పోటీలు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఎంవిపి డబల్ రోడ్ లో గల ఎస్ రాజా గ్రౌండ్ లో 3న ఉదయం 8 గంటల నుంచి పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడపాల శంకరరావు మాట్లాడుతూ 10 సంవత్సరాల వయసు నుంచి 55 సంవత్సరాల వయసు వరకు 12 కేటగిరీలో పోటీలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక జిల్లా స్థాయి నుంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద రావు, రవి శంకర్, వైకే ప్రభాకర్, మురళీకృష్ణ, భాను రెడ్డి, శైలజ,పుష్పలత,గణపతి రావు పుష్ప,నాగేశ్వరరావు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్నవారు మేరు రవిశంకర్ 9866022515,వై కే ప్రభాకర్ ,9000937083 సంప్రదించవలసినదిగా కోరారు.

## 87వ వార్డ్‌లో క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తా

### : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**- నిధులు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యే విదంగా చూడాలని అధికారులకు ఆదేశాలు - వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్ ఆధ్వర్యంలో పనులను పరిశీలించిన మేయర్ పీలా శ్రీనివాసరావు**



**గాజువాక, జులై 22, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధిలో సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న నాలుగు ఎకరాల ముప్పై సెంట్లు స్థలంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణపు పనులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మరియు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు కేటాయించిన నిధులు తక్షణమే విడుదల చేసి పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని నగర్ మేయర్ పీలా శ్రీనివాసరావు జోనల్ కమిషనర్ శేషాద్రి లను కోరారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ ఎంఆర్ఎస్ అప్పారావు, వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, వ్రరై రాంబాబు.ఎస్ పెంటారావు, భాస్కరరావు, ఆనంద్ కుమార్, పోతల కృష్ణ, కడుపుట్ల శ్రీను, చక్రి, జాన్, రమేష్, సుందర్, సునీల్, బొడ్డేటి దేవుడు, డి వీ సూరిబాబు, టీఎస్ మూర్తి, దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు యాజ మాన్యం ఏక పక్ష నిర్ణయం తగదు



**ఉక్కు నగరం, జులై 22, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు యాజమాన్యం ఏక పక్షంగా సీనియర్ ఉద్యోగులను ఇతర విభాగాలకు ట్రాన్స్ ఫర్ చేయడం సరైంది కాదని ఏ. ఐ.టి.యూ సి ఆక్షే పించింది. ఈ మేరకు మంగళ వారం స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ పర్సనల్ కు స్టీల్ ఏ. ఐ.టి.యూ.సి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టీల్ ఏ. ఐ.టి.యూ సి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కె.ఎస్.ఎన్.రావు , డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఉద్యోగులను ఇతర విభాగాలకు ట్రాన్స్ ఫర్ చేయడం సమంజసం కాదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం లో యాజమాన్యం భద్రత పై దృష్టి సారించాలని అన్నారు . ఉద్యోగుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని , పెండింగ్ సమయాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉక్కు యాజమాన్యం తో భేటీ ఐ న వారిలో నాయకులు డి. దేముడు , బి.ఎం.ఎల్ నాయుడు , చీకటి శ్రీనివాస్ రావు ఉన్నారు .

## కోర్టుకు హాజరైన వీఏంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, జులై 22, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ హయంలో అక్రమ కేసు నమోదు చేసిన నేపథ్యంలో వీఏంఆర్డీఏ చైర్మన్ ఎం. వి ప్రణవ్ గోపాల్ మంగళవారం విశాఖ జిల్లా కోర్ట్ కు హాజరయ్యారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఋషికొండ ప్యాలెస్ నిర్మాణం పై నాడు టీడీపీ ఛలో రుషికొండ అనే కార్యక్రమం పేరిట పిలుపు ఇవ్వటంతో పోలీసులు నాటి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి, దాదాపుగా అందరినీ గృహ నిర్బంధం చేశారు. కొంత మందిని పార్టీ కార్యాలయం నుంచి బయటకు రాకుండా చేశారు. ఐతే టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హెూదాలో ఎం వి ప్రణవ్ గోపాల్ని పోలీసులు నిలువరించినా రుషికొండ చేరుకొని నిరసన తెలిపారు. దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు కు సంబంధించి జిల్లా కోర్ట్ వీ ఏం ఆర్ డీ ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేశ్ లు హాజరు కాగా, టీడీపీ లీగల్ సెల్ ప్రతినిధులు శోభన్ బాబు, బుగత సత్యనారాయణ, సారధి తదితరులు వాదనలు వినిపించారు.

# పారదర్శకంగా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ బదిలీలు..

## సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ కె.రామారావు



సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ కె.రామారావు

(విశాఖపట్నం, మేజర్ న్యూస్)

**గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ బదిలీలకు సంభందించి ప్రభుత్వం జీవో నెంబర్ 23ను విడుదల చేసింది.. బదిలీల్లో పాటించాల్సిన నియమ నిభందనలను, ఎప్పట్లోగా ప్రక్రియ పూర్తిచేయాలన్న అంశాలను జివోలో ప్రభుత్వం పొందుపర్చింది.. ఈ జీవో ప్రకారం విశాఖ ఉమ్మడి జిల్లాల్లో సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ల బదిలీ ప్రక్రియ పూర్తయింది.. అయితే బదిలీ ప్రక్రియ అంశంపై పలు ఆరోపణలు వినిపిస్తున్న నేపధ్యంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ వి.రామారావు ఇందుకు సంభందించిన వివరాలను వెల్లడించారు. ప్రక్రియ మొదలైనప్పటి నుంచి పూర్తయినంత వరకు, నిభందనలు ప్రకారం పారదర్శకంగా బదిలీల ప్రక్రియ ఏ విధంగా ముగించిన అంశాన్ని సూర్య దినపత్రిక ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వూలో తెలియజేశారు..**

**ప్రశ్న: వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ బదిలీల ప్రక్రియ ఎప్పుడు మొదలైంది?**

**జవాబు:** బదిలీలకు సంభందించి ప్రభుత్వం 15 మే 2025 జీవో నెంబర్ 23 విడుదల చేసింది. బదిలీలు ఏ విధంగా చేయాలి.. ఏ ఏ అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.. ప్రక్రియ ఎప్పటిలో పూర్తి చేయాలి వంటి మార్గదర్శకాలు సూచిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జివో పేర్కొన్న ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది.

**ప్రశ్న: కౌన్సిలింగ్ నిర్వహించకుండానే బదిలీలు చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి?**

**జవాబు:** అవి నిరాధారమైన ఆరోపణలు.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మేము జూన్ 30వ తేదీన నగరంలోని ఐఎం భవనంలో విశాఖపట్నం జిల్లాతో పాటు., అప్పటి విశాఖ ఉమ్మడి జిల్లాలైన అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. కౌన్సిలింగ్ తేదీని కూడా ముందుగానే ఉమ్మడి విశాఖ జిల్లాల సచివాలయ ఉద్యోగులకు తెలియజేయడం జరిగింది. ఆయా జిల్లాల సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్లు పర్యవేక్షణలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఆ రోజు పాత్రికేయులు కూడా వచ్చి కౌన్సిలింగ్ అంశాలను మీడియాలో ఇవ్వడంజరిగింది.

**ప్రశ్న: బదిలీల్లో ఏ ఏ అంశాలు పరిగణలోకి తీసకున్నారు?**

**జవాబు:** జివో నెంబర్ 23లో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. కంటి చూపు సమస్యలు ఉన్నవారికి, మానసిక, శారీరక వైకల్యం ఉన్న పిల్లలు, తల్లిదండ్రులు ఉన్న వారికి, శారీరక వైకల్యం ఉన్న ఉద్యోగులకు, రెండేళ్ల పైబడి ఏజెన్సీలో పనిచేసిన ఉద్యోగులు తదితర పలు అంశాలను పరిగణలోకి తీసుకుని బదిలీలో తొలి ప్రాదాన్యత అంశాన్ని పరిశీలించడం జరిగింది.

**ప్రశ్న: అనకాపల్లి, ఏఎస్ఆర్ జిల్లాల బదిలీల్లో మీ ప్రమేయం లేదని తెలిసింది?**

**జవాబు:** ఆయా జిల్లాల కలెక్టర్ల పర్యవేక్షణలో ఆయా జిల్లాల సోషల్ వెల్ఫేర్ డిడిలు బదిలీలు చేశారు. అందులో నేను కలుగచేసుకోలేదు. విశాఖ జిల్లాలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ బదిలీలకు సంబంధించి మాత్రమే నా ప్రమేయం ఉంది. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని పారదర్శకంగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. బదిలీలకు సంభందించిన అంశాలను మన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. బదిలీల అనంతరం ఆయా నివేదికలను కలెక్టర్ వారికి సమర్పించడం జరిగింది.

**ప్రశ్న: విశాఖ జిల్లా పరిధిలో ఎంతమందికి బదిలీ చేశారు?**

**జవాబు:** విశాఖ జిల్లాలో 57 మంది ఉద్యోగులకు గాను 30 మందికి బదిలీ చేశాం. ప్రభుత్వ ఇచ్చిన మార్గదర్శకాలు ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి మాత్రమే బదిలీ చేయాల్సి ఉంది. కేవలం 30 మందికి మాత్రమే ఐదేళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులు ఉన్నారు. వారిని మాత్రమే బదిలీ చేయడం జరిగింది.

# ఆదర్శనీయుడు ఆనంద్ గజపతిరాజు

## పుస్తకావిష్కరణ సభలో ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జూలై 22, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పూసపాటి ఆనంద్ గజపతిరాజు జీవితంపై రాసిన పుస్తకాన్ని గోవా గవర్నర్ గా నియమితులైన అశోక్ గజపతిరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు మంగళవారం రాత్రి గ్రాండ్ బే హోటల్ లో ఆవిష్కరించారు. ఆనంద్ గజపతి రాజు 75 వ జయంతిని పురస్కరించుకుని ఆయన కుమార్తె ఊర్మిళ గజపతి రాజు ఈ పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ఎంతో పరిణితి చెందిన తన సోదరుడు ద్వారా అనేక విషయాలను నేర్చుకున్నానని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి గల ఆనంద్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రీడా స్థలాల విషయంలో తీసుకున్న నిర్ణయం ఎంతో మంది క్రీడాకారులకు మేలు చేసిందన్నారు. ఇతరుల కోసం పని చేసే వారి జీవితాలు ధన్యమని.. ఆనంద్ గజపతిరాజు అనేక ధార్మిక కార్యక్రమాలు చేసిన ఆదర్శనీయుడన్నారు. పుస్తకరచనకు ఎంతో పరిశోధన చేయాలని, తన తండ్రి గురించి పుస్తకాన్ని తీసుకు వచ్చిన ఊర్మిళ మంచి ప్రయత్నం చేసిందని అభినందించారు. రాజకీయ వ్యవస్థలో సైంటిస్టులు, త్రివిధ దళాలను స్పష్టతతో పని చేయిస్తే ఆపరేషన్ సింధూర్ లాంటి విజయాలు సాధించవచ్చన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన రాజర్షిగా ఆనంద్ గజపతిరాజును అభివర్ణించారు. విలువలు తగ్గిన రాజకీయాల్లో ఇమడలేక వాటికి స్వస్తి పలికి, రచనా వ్యాసాంగానికి.. ప్రజల సేవకు.. అంకితమైన ఆనంద్ ఆదర్శమైన వ్యక్తిత్వానికి ప్రతీక అని ప్రశంసించారు. భీమిలి నుంచి గెలిచిన ఆనంద్ విద్యాశాఖ మంత్రిగా సేవలందించారని, తాను కూడా భీమిలి నుంచి గెలిచి విద్యాశాఖ మంత్రిగా పని చేసినప్పుడు ఆనంద్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకున్నానని తెలిపారు. ఎంతో శ్రమకోర్చి తన ఆలోచనలను పుస్తక రూపంలోకి తీసుకువచ్చిన ఊర్మిళ కృషిని ప్రశంసించారు. గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు నియామకం సరైన ఎంపికని, గవర్నర్ పదవికి ఆయన వన్నె తీసుకువస్తారని పేర్కొన్నారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఆనంద్ గజపతిరాజు సతీమణి సుధా గజపతిరాజు, కుమార్తె ఊర్మిళ గజపతిరాజు, మాజీ ఎంపీ ప్రదీప్ కుమార్ దేవ్, సాతులూరి గోపాలకృష్ణమా చార్యులు, వీరేష్ చంద్రదేవ్, విద్య గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. సింహాచలం దేవస్థానం అర్చకులు అశోక్ గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు తదితరులకు మంత్రోర్చనల మధ్య ఆశీర్వచనాలు చేశారు.

# బంగారు కుటుంబాలకు మార్గదర్శుల

# మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

## జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**విశాఖపట్నం, జూలై 22, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర జీరో పోవర్టి – పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్) లో భాగంగా మార్గదర్శులకు బంగారు కుటుంబాల మ్యాపింగ్ పై మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయడానికి అవసరమైన మార్గదర్శులను ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎంపిక చేయబడిన 2600 మార్గధర్సుల ఒక్కొక్కరికి 10 బంగారు కుటుంబాలు చొప్పున 26 వేల బంగారు కుటుంబాల మ్యాపింగ్ 2 రోజుల్లో పూర్తికావాలని ఆదేశించారు. ఆగస్టు 15 నాటికి 73% లక్ష్యం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు. సమావేశంలో మొదటగా జిల్లా ప్రణాళికా అధికారి శ్రీనివాసరావు బంగారు కుటుంబాల మ్యాపింగ్ మరియు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పై జిల్లా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్తిబాబు, జిల్లా పౌర



సరఫరాల అధికారి భాస్కరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మణరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ వేగవంతం చేయాలి



**సీతానగరం, జూలై 22, మేజర్ న్యూస్:** ఓపెన్ టెన్త్ . ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ వేగవంతం చేయాలని, అసిస్టెంట్ కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ . డి. సి. యం. సుధాకరరావు కోరారు. ఈ మేరకు స్థానిక సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో గోడ పత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక అంగన్వాడీ, ఆశావర్కర్స్ . గ్రామీణస్థాయిలో పదవతరగతి పూర్తిచేయని మహిళలకు అవగాహన కల్పించి అడ్మిషన్స్ చేయాలని, సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయిని ఇల్లా ప్రసన్న లక్ష్మి, ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసిస్టెంట్స్ సుమతి, రోహిణి . యం. ఆర్. సి స్టాఫ్ పాల్గొన్నారు.

## వైద్యాధికారులు వసతి గృహాలను
# విధిగా సందర్శించాలి

**పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**




**పార్వతీపురం, జూలై 22, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ వైద్యాధికారులందరూ తమ పరిధిలోని వసతి గృహాలను విధిగా సందర్శించి, విద్యార్థులను పరీక్షించి వారి బాగోగులను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, అనీమియా వంటి వాటితో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన వైద్యాన్ని అందించాలని పేర్కొన్నారు. అలాగే ఏఎన్ఎం లేదా ఆశావర్కర్లు ఎప్పటికపుడు వసతి గృహాలకు వెళ్లి విద్యార్థుల బాగోగులను తెలుసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడే విద్యార్థులు ఉంటే, పూర్తి వివరాలు తెలుసుకొని ఏమాత్రం అనుమానం ఉన్నా రక్త పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణకు రావాలని అన్నారు. ఒకే వసతి గృహంలో ఎక్కువ మంది విద్యార్థులు అనారోగ్యానికి గురైనట్లయితే అక్కడ పారిశుధ్యం, తాగునీటి పరీక్షలను సంబంధిత అదికారుల ద్వారా చేపట్టి, అవసరమైన వైద్యాన్ని అందించాలని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత మాసంలో మలేరియా కేసులు కంటే ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయని, రానున్న మూడు మాసాల్లో పూర్తిగా మలేరియా నిర్మూలన కావాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు ఆర్ఎంపీ, నాటు వైద్యులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. సంచార వైద్య శాలల ద్వారా మారుమూల ప్రాంత ప్రజలకు వైద్యాన్ని అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధులకు సంబంధించిన మందులు, కిట్స్ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని, ఎటువంటి కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో ఈ నెల 16వ తేదీ నుంచి పారిశుధ్య పక్షోత్సవాల కార్యక్రమం జరుగుతుందని, ఇందులో వైద్యాధికారులు, సిబ్బంది భాగస్వామ్యమై తమ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రం చేయించు కోవాలని సూచించారు. ఫ్రైడ్ డ్రైడే యాక్టివిటీ బాగా జరగాలని, అనీమియా యాక్షన్ కమిటీలు చురుకుగా పాల్గొని రక్తహీనత లేకుండా చూడాలని తెలిపారు. పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎలకు కేటాయించిన గిరిచైతన్య వాహనాల ద్వారా గిరిజన ప్రజలకు అన్ని విషయాలపై అవగాహన కల్పించి, చైతన్య పరచాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన పిల్లలందరికీ జనన ధృవీకరణ పత్రాలను ఏఎన్ఎంల ద్వారా తల్లులకు ఇప్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నిరోధక చర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లీ బిడ్డల సేవల నమోదు ప్రక్రియ పక్కాగా జరగాలని, ప్రమాదకర గర్భిణీలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అభా ఐడీ నమోదు శత శాతం కావాలని, రక్తహీనత నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేసుకునే వారికి జనని ఆరోగ్య రక్ష పథకం వర్తింపచేయాలని తెలిపారు. మాతా, శిశు మరణాలు ఉండరాదని, జాతీయ టీకాల కార్యక్రమం శత శాతం సాధించాలని అన్నారు. అసంక్రమణ వ్యాధుల సర్వే, స్క్రీనింగ్ చేయాలని కలెక్టర్ వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.బాస్కరరావు, జిల్లా మలేరియా అధికారి డా. వై.మణి, ఐసిడిఎస్ పీడి డా. టి.కనకదుర్గా, ఇతర వైద్యాధికారులు, డెప్యూటీ డిఎంహచలు, పాల్గొన్నారు.

## కొయ్యనపేట గ్రామపంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**మన్యం జిల్లాలో మరో ముగ్గురు కార్యదర్శులు సస్పెన్షన్**

**మక్కువ , జూలై 22, మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం కొయ్యనపేట గ్రామపంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మక్కువ మండలం కొయ్యనపేట కార్యదర్శిగా జై పైడ్రాజు ఇటీవల బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఈయన ఇంతవరకు సీతానగ రం మండలం జోగింపేట గ్రామ కార్యదర్శిగా పనిచేశారు. జోగంపేట గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కాలంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన 14, 15 ఆర్థిక సంఘం నిధుల్లో అవకతవకలకు పాల్పడినట్టు రుజువు కావడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈయనతో పాటు జిల్లాలో సీతానగరం మండలం , కృష్ణరాయపురం గ్రామపంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాసరావును , బొబ్బిలి మండలం ఆలజంకి గ్రామపంచాయతీ కార్యదర్శి పి ధనలక్ష్మి , పార్వతీపురం మండలం , విఆర్ పేట గ్రామపంచాయతీ కార్యదర్శి టి కిరణ్ కూడా జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వీరు నలుగురు కలిసి గ్రామపంచాయతీ లకు సంబంధించిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు 33 లక్షల 32 వేల 652 రూపాయలు అవకతవకలకూ పాల్పడినట్టు కలెక్టర్ తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెండ్ కాపాడిన కార్యదర్శులు ప్రస్తుతం వివిధ పంచాయతీల్లో పనిచేస్తున్నట్టు తెలిపారు.




## మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన



**గుమ్మలక్ష్మీపురం, జూలై 22, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలం,కోసింగిభద్ర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జనసేన పార్టీ కురుపాం నియోజకవర్గం సమన్వయకర్త కద్రక మల్లేష్ మంగళవారం పరిశీలించారు. భోజన నాణ్యతను అడిగి తెలుసుకునీ ఇంకా మెరుగైన భోజనాన్ని పెట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్న నేపథ్యంలో మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తుందని, ఈ మేరకు అన్ని పాఠశాలలకు సన్న బియ్యం సరఫరా చేస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజనం పథకం విషయంలో ఎక్కడ రాజీ పడరాదని సూచించారు.

## పీ4 కార్యాచరణపై సమీక్ష సమావేశం



**గరుగుబిల్లి, జూలై 22, మేజర్ న్యూస్:** పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం పి 4 కార్యాచరణపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ పేదరికం పూర్తిగా తొలగించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మార్గదర్శుల సహా య సహకారాలతో బంగారు కుటుం బాలను పైకి తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యం, తదితర మౌలిక సదుపాయాల అభి వృద్ధికి బంగారు కుటుంబాలకు తోడ్పాటు అందించేందుకు మార్గ దర్శులు తోడ్పాటు అందిస్తారని ఎంపీడీవో పైడితల్లి వెల్లడించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్),గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులతో మట్టికి జీవం: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 22, మేజర్ న్యూస్:** పచ్చిరొట్ట ఎరువులతో మట్టికి జీవం వస్తుందని, భూమి సారవంతం అవుతుందని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. జీవన ఎరువులతో పంటకు బలం వస్తుందని అన్నారు. పది శాతం ఎరువులు ఆదా చేయెచ్చని తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, గుమ్మలక్ష్మీపురంలోవ్యవసాయశాఖ రూపొందించిన పచ్చిరొట్ట విత్తనాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం 100% రాయితీపై వరి నాట్ల యంత్రాలను ఇద్దరు పివిటిజి రైతులకు అందజేశారు. ఐటిడిఎ, వ్యవసాయశాఖ వారి సహకారంతో ఈ యంత్రాలను పంపిణీ చేశామన్నారు. వీటి ద్వారా రైతులకు సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎడిఎ అన్నపూర్ణ, పిఎఓ శ్రీనివాసరావు, గుమ్మలక్ష్మీపురం ఏఓ పల్లేరుక శంకరరావు, కురుపాం ఏఓ నాగేశ్వరరావు, ఎఇఓ శివ, గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడ్డాకుల నరేష్, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఫోర్‌పై గ్రామసభ




**సీతానగరం, జూలై 22, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో రామ మందిరం వద్ద మంగళవారం పిఫోర్ పై గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం ఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టముగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ముందుగా గ్రామంలో సర్వే చేసి అనంతరము దారిద్ర దిగువ ఉన్న కుటుంబాలను ఎంపిక చేసుకుని వాటిని బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాధ్యత గ్రామస్థాయి అధికారులు వహించాలని అర్హులైన లబ్ధిదారులను ఇప్పటికే గ్రామం నుంచి 20 కుటుంబాలను చొప్పున ఎంపిక చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతి సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**గుమ్మలక్ష్మీపురం, జూలై 22, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు కురుపాం నియోజకవర్గం, కురుపాం మండలం, గుమ్మ, ఏగులవాడ గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ & కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ని ఘనంగా స్వాగతం పలికారు. కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, మండల కన్వీనర్ కొండయ్య, నియెజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నాయకులు సుకేష్ పండా, స్థానిక సర్పంచ్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## పంటల నమూనాలతో ఆర్థిక అభివృద్ధి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 22, మేజర్ న్యూస్:** రైతులు పంటల నమూనాలతో ఆర్థిక అభివృద్ధినీ సాధించొచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు ఏం. శ్రావణ్ కుమార్ నాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని దుడ్డుకల్లు గ్రామంలో రాయగడ జమ్మూ, గొయ్యి పాక, చాపరాయి బిన్నిడి యూనిట్లకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ప్రప్రథమంగా తమ యొక్క పూర్తి స్థాయి విస్తీర్ణం లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి ఏ.టి.యం, ఏ గ్రేడ్, ఏ గ్రేడ్ ప్లస్, డి.అర్.పి.యం, వరి గట్లు వెడల్పులో ఆకు, కూరగాయలు, పండ్ల మొక్కలు, తీగ జాతులు వేసుకొని ఆర్దికాబివృద్ధి సాధించడం జరుతుందని అన్నారు. కార్యకర్తలుకు సంబంధించిన గ్రామంలోని రైతులకు ఆదర్శవంతంగా ఉండాలని,రైతులచే పంటల నమూనాలు వారి యొక్క ఆర్థికాభివృద్ధి సాధించేలా కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గిరిజన ప్రాంతంలోని నేల వివిధ రకాల పంటలుకు,మరియు పసుపు, అల్లం,ఫైనాపిల్, కర్రపెండ్ల%శీ%, మొదలగు పంటలు వేసుకోవడం వల్ల అదిక దిగుబడులు సాధించడానికి అవకాశం వుందన్నారు. మన జిల్లాలో జట్టు సంస్థ సూచనలు,సలహాలు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం నిజంగా అభినందించదగ్గ విషయమని,అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.గత ఏడాది,ఇప్పుడు ఏ, ఏ పంటలు వేశారు, ఎంత ఆదాయం పొందారు, ఇంకా ఎక్కువ ఆదాయం ఎలా పొందాలో వివరించారు. శ్రీ రాగి, శ్రీ వరి,చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలన్నారు.మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ ఉత్పత్తులు జోడించి అదిక దిగుబడులు సాధించేలా కార్యకర్తలు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. పండ్ల తోటలలో అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం రైతులు పొందడానికి కార్యకర్తలు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ. రెడ్డి అన్నపూర్ణ, జట్టు సంస్థ కొ ఆర్డినేటర్ యం.నూకమ్ నాయుడు, మండలం మోడల్ థి మోటిక్ లీడ్ గణేష్ శరత్ చంద్ర, యంగ్ ప్రొఫెషనల్ రవి తేజ,జీవ ప్రాజెక్ట్ కొ ఆర్డినేటర్ జి. ప్రోబోద్ మండలం ఇన్చార్జి యం.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**సీతానగరం, జూలై 22, మేజర్ న్యూస్:** మండలంలోని పెదఅంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి పి సాయి రమ్య ఆధ్వర్యంలో లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి రోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ మేరకు ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందస్త జాగ్రత్తలు పాటించాలన్నారు గ్రామంలో పారిశుధ్యము తాగునీరు వద్ద మురుగునీరు నిలవ లేకుండా చూడ్డం ఉంటే చేయాలన్నారు దోమల నివారించేందుకు పిచికారి చేయాలన్నారు జ్వరాలు దగ్గు తలనొప్పి ఉంటే వ్యాధులతో బాధపడే వాళ్ళు తనిఖీలు నిర్వహించారు వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## చేసింది తక్కువే.. చెప్పుకున్నదే ఎక్కువ.

### అడ్డాకుల చిన్నారావు ఎద్దేవా..



**గుమ్మలక్ష్మీపురం, జూలై 22 (మేజర్ న్యూస్):** సీఎం చంద్రబాబు అధినాయకత్వంలో గల కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి యేడాది పూర్తి కావచ్చినప్పటికి ప్రజలకు మరి ముఖ్యంగా రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒరగబెట్టిందేమీ లేదని.. సరి కదా? సుపరిపాలన పేరిట గడప తొక్కే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 'ఔరా ' అనిపించుకుంటున్నారని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. రైస్ కార్డులు, పింఛన్లు, వివిధ రకాల ధ్రువీకరణ పత్రములు క్షేత్రస్థాయిలో గ్రామ /వార్డు సచివాలయపు సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో "ఆప్షన్ల పేరిట" కాలయాపన చేస్తోందని, తద్వారా అర్హులు కూటమి ప్రభుత్వం అందించే అరకొర సంక్షేమ పథకాలను సైతం పొందుకోలేకపోతున్నారని ఆయన మండిపడ్డారు. కాగా.. ఎన్నికలలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు పి ఆర్ సి కమిషన్ను నియమించకపోవడం, రావలసిన బకాయిలు, మూడు డిఏలు ఇప్పటికే పెండింగ్లో పెట్టడం, పదోన్నతుల కోసం వేచి ఉన్న ఉద్యోగుల కొరకు జాయింట్ స్టాఫ్ కమిటీని ఏర్పాటు చేయకపోవడం వంటి అపరిష్కృత సమస్యల దృష్ట్యా ప్రభుత్వంపై ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. వెరసి గిరిశిఖర గ్రామాలల్లో సరి అయిన రహదారులు లేక ఇప్పటికినీ "డోలీలమోతలు " తప్పడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాల్సిన అత్యవసర సేవలను గాలికి వదిలేసి, యోగాంధ్ర, మెగా పిటిఎం, అమరావతిలో ఐకాన్, క్వాంటం వ్యాలీ వంటి నిర్మాణాలకు తహతహలాడుతూ లక్షల కోట్లు మంజూరు అంటూ కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రతి చిన్న పనికి భూతద్దంలో చూపిస్తూ" గిన్నిస్ రికార్డ్" లలో నమోదయ్యేంతగా తమకు తామే డిక్లరేషన్లు ఇచ్చుకోవడం విడ్డూరంగా ఉందని, దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నిరసిస్తోందని చిన్నారావు తెలిపారు.

## వైద్యాధికారిగా డా.తిరుమల ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

### మెరుగైన వైద్య సేవలో అందిస్తా..



**గరుగుబిల్లి, జూలై 22, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ ఎన్.ఎం.కె తిరుమలప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలలో బాగంగా పార్వతీ పురం మండలం బంద లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ తిరుమలప్రసాద్ ను గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారిగా నియమించారు.ఇంతవరకు వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ సంతోష్ కుమార్ ను పార్వతీపురం బదిలీ చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తన వంతు అందిస్తాన ని పేర్కొన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో సీజన్ లో వ్యాధులు ప్రబలే అవ కాశం ఉన్నందున ఏగ్రామంలోనైనా జ్వరాలు,డయేరియా తదితర వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే వైద్య సిబ్బందికి సమాచారం అందిం చాలని డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు.అదే విధంగా ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తు తం మందులు కొరత లేదని తెలిపారు.ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామ సచివాలయాల పరిధిలోని వైద్య సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు.సీజనల్ వ్యాధులు ఆశించకుండా ఉండేలా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలియజేయడం జరుగుతుందని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

## శాకాంబరి అవతారంలో పోలమాంబ దర్శనం

### పోలమాంబ ఆలయాల్లో ఆషాడ మాసం శోభ

### అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**మక్కువ, జూన్ 22, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత శ్రీ పోలమాంబ అమ్మవారు ఆషాడ మాసం మంగళవారాన్ని పురస్కరించుకొని శాఖంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శంబర గ్రామంలో గల శ్రీ పోలమాంబ ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. గ్రామ శివారులో గల శ్రీ పెద్ద పోలమాంబ , చదురు గుడి , వనం గుడిలో వెలసిన శ్రీ చిన పోలమాంబలకు ప్రత్యేకమైన వివిధ రకాల కూరగాయలు , పలు రకాల పండ్లతో అలంకరించడంతో శాఖాంబరి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ పోలమాంబ అమ్మవార్లను వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజల సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారి కుంకుమ, ప్రసాదంలును ఆలయ ఆశాదీలు పంపిణీచేశారు. శాఖంబరి ఉత్సవమునకు అవసరమగు వివిధ రకాల కూరగాయలు, పండ్లను విశాఖపట్నానికి చెందిన తిరుపతిరావు , ఇందిరా దంపతులు సమర్పించారు. ఆలయ నూతన కార్యనిర్వాహణాధికారి బి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ వి సింహాచలమమ్మ, ఎంపీటీసీ తీళ్ల పోలినాయుడు, ఉపసర్పంచ్ అల్లు వెంకటరమణ, మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు నైదాన తిరుపతిరావు, మాజీ చైర్మన్ గంజి కాశీనాయుడు,అక్యాన నర్సింగరావు, గొట్టాపు కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆలయ ఆశాదీలు చొక్కాపు ఈశ్వర రావు , జన్నిపేకాపు భాస్కరరావు, జన్నిపేకాపు రామారావులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రహదారికి మోక్షం కలిగించండి

### ఎమ్మెల్యే బేబినాయనకు మొరపెట్టుకున్న గ్రామస్తులు



**బొబ్బిలి, జూలై 22, మేజర్ న్యూస్:** దిబ్బగూడి వలస జంక్షన్ నుండి రాజుపేటకు వెళ్లే రహదారి కి మోక్షం కలిగించండని రాజు పేట గ్రామస్తులు ఎమ్మెల్యే బేబినాయన కు వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు సుపరిపాలన కార్యక్రమంలో రాజుపేట గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే బేబీ నాయన కి మంగళవారం గ్రామానికి చెందిన బోను రవికుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిబ్బగుడి వలస నుంచి రాజుపేట కి వెళ్లే రహదారి తీవ్ర ఇబ్బంది కరమైన పరిస్థితిలో ఉందన్నారు. ఈ రహదారి మార్గం గుండా రాజుపేట, సీతయ్యపేట,గుమ్మిడివరం ప్రజలు అను నిత్యం రాకపోకలు చేస్తారన్నారు. వర్షం పడితే రోడ్డుమీద ప్రయాణించడానికి చాలా భయంగా ఉంది అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ రోడ్డుకి ఇంతవరకు మోక్షం రాలేదన్నారు. రోడ్లు శాంక్షన్ అయ్యాయని ఎన్నో సంవత్సరాల నుండి చెప్తున్నప్పటికీ,ఇంత వరుకు ఎటువంటి మార్పు రాలేదు అని అన్నారు.రోడ్లు బాగోక ప్రజల తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.త్వరగా రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల సంక్షేమానికి పెద్ద పీఠ వేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బస్సు ని ఏర్పాటు చేయాలని కోరారు.

## బాబు ష్యూరిటీ మోసం పక్కా గ్యారెంటీ: జోగారావు



**పార్వతీపురం రూరల్, జూలై 22, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం మండలం, బందలుప్పి గ్రామంలో నేడు స్థానిక సర్పంచ్ యాళ్ళ ప్రమీలాదేవి, ప్రతాప్ అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టడం జరిగింది. గ్రామంలో ప్రజల సమీక్షల్లో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికి వంచన చేసింది అని, మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలలుగా హామీలు అమలు చేయకుండా ప్రజలను వంచించింది అని తెలుపుతూ మీ అందరికీ కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా హామీలు అమలు జరిగేంత వరకు మీ అందరి పక్షాన నిలిచి పోరాటం చేయాలని మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు ఇవ్వడం జరిగింది అని అందుకు నేడు మేమంతా మీదగ్గరకు వచ్చి మీకు జరిగిన అన్యాయం ప్రభుత్వానికి తెలిసేలా చేసి మీకు తప్పక న్యాయం చేసేంత వరకూ ప్రభుత్వం తో ఈ ప్రతిపక్షం పోరాటం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ మజ్జి శోభారాణి జెడ్పిటిసి బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీలు సిధ్ద జగన్నాథం, బి రవికుమార్, స్థానిక సర్పంచ్ యాళ్ళ ప్రమీలాదేవి, ప్రతాప్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు బంకపల్లి వాసుదేవరావు, చందాన శివాజీ, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు బలగ నాగేశ్వరరావు, మండల పార్టీ ప్రజా ప్రతినిధులు మజ్జి శేఖర్, చింతల ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోళ్ల కృషితో పలు దేవాలయాకు నిధులు మంజూరు



**లక్కవరపుకోట జూలై 22 మేజర్ న్యూస్:** ఎస్ కోట నియోజకవర్గం లోని పలు దేవాలయాల పునరుద్ధరణకు ధూప దీప నైవేద్యాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎస్ కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చేసిన కృషి ఫలితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఎస్.కోట నియోజకవర్గంలో గల రెండు దేవాలయాలకు సర్వశ్రేయోనిధి నుండి రూ.72,00,000/- నిధులు అలాగే నియోజకవర్గ పరిధిలోని 5 దేవాలయాలకు దూపదీప నైవేద్య పథకం కింద ప్రతి ఆలయంకు నెలకు రూ.10,000/- చొప్పున దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు అనం రాంనారాయణ రెడ్డి మంజూరు చేసారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి విలేకర్ల కి తెలిపారు , కొత్తవలస మండలం మిందివలస రామచంద్రపురం గ్రామం లోని రామాలయం, పునరుద్ధరణ పనుల నిమిత్తం రూ.32,00,000/- మంజూరు.. కొత్త వలస మండలం వీరభద్రపురం పంచాయతీ, ములగపాకవాని పాలెం గ్రామంలో గల రామాలయం , పునరుద్ధరణ పనుల నిమిత్తం రూ.40,00,000/-

**ధూప దీప నైవేద్య పథకం క్రింద ఆలయాల వివరాలు:-** శ్రీ పార్వతి బసవేశ్వర స్వామి వారి ఆలయం, జామి గ్రామం, జామి మండలం. శ్రీ సీతారామాలయం, రంగారాయపురం గ్రామం ఎల్.కోట మండలం. శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయం, రంగారాయపురం గ్రామం, ఎల్.కోట మండలం. శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం,తిమిడి గ్రామం, ఎస్.కోట మండలం. శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం, నల్లబిల్లి గ్రామం, వేపాడ మండలంకి నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రికి చంద్రబాబు నాయుడు కి దేవాదాయ శాఖ మంత్రి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు

## పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలి



**పూసపాటిరేగ, జూలై 22, మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జీవన్ రాణి పీహెచ్ వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేశారు. రెలివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్యాధికారిణి జీవన్ రాణి మంగళవారం తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఓపి పెరిగే విధంగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ల్యాబ్లను కూడా పరిశీలించి అవి పని చేసే విధానాలపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులతో పాటు ఆరోగ్య సిబ్బంది కూడా సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని ఈ సందర్భంగా డిఎం హెచ్ ఓ హెచ్చరించారు.

## అచ్యుతానందన్ మృతి ఉద్యమాలకు తీరని లోటు



**బొబ్బిలి, జూలై 22, మేజర్ న్యూస్:** కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి ప్రజా, కార్మిక, రైతు ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అచ్యుతానందన్ విద్యార్థి దశ నుంచే వ్యవసాయ కార్మికుల సమస్యలపైన, పేదలకు భూమి ఇవ్వాలని భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కష్టజీవుల పక్షాన పోరాటం చేయడంతో హత్యాయత్నం చేసినప్పటికీ భయపడకుండా పోరాటం చేశారన్నారు. ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజల కోసం పని చేసి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఎస్.గోపాలం, నాయకులు ప్రసాద్, లక్ష్మి, యుగంధర్, ఎస్.ఎఫ్.ఐ టావ్ శివ, సభ్యులు పాల్గొన్నారు.

## మైన్స్ లీజు కాలాన్ని పొడిగించాలని ఆర్డీవోకు వినతి



**చీపురుపల్లి జూలై 22 మేజర్ న్యూస్:** గరివిడి మండలం దేవాడ, సదానందపురం మైన్స్ లీజు కాలాన్ని పునరుద్ధరించి తద్వారా మైన్స్ లో పనిచేస్తున్న సుమారు 500 మంది కార్మికులకు ఉపాధి అవకాశం కల్పించాలని సీఐటీయూ నాయకులు చీపురుపల్లి ఆర్డీవో కి వినతి పత్రంలో కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ పరిపాలనా ధికారికి మంగళవారం అందజేశారు. మండలంలోని దేవాడ, సదానందపురం మైన్స్ లీజు కాలం పూర్తి అయిందని, ఈ నేపథ్యంలో అక్కడ పనిచేస్తున్న 500 మంది కార్మికులను విధుల నుండి తొలగిస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం నోటీసులు జారీ చేసిందని, దీంతో కార్మికులు వీధిన పడే ప్రమాదం చోటుచేసుకుందన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఉపాధి కల్పించడం లో భాగంగా దేవాడ, సదానందపురం మైన్స్ లీజు ని ప్రభుత్వం పొడిగించడం ద్వారా కొనసాగించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.గౌరినాయుడు, మైన్స్ కార్మిక నాయకులు పిసిని అప్పలనాయుడు, రమణ, కంది రామారావు, ఉత్తరావల్లి ప్రకాష్, జగదీష్, ముఖేష్, సాంబ, పెన్నవర్ల సంఘ ప్రతినిధులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే సుపరిపాలన సాధ్యం: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి జూలై 22, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం తోనే సుపరిపాలన సాధ్యమని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ బేబీ నాయన పాల్గొన్నారు. మండలంలో రాజుపేట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు..అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొందరిని పరామర్శించి వారికి ఎలాంటి సహాయం కావాలన్నా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ వెన్నెల నాగరాజు, గోపాలరాయుడుపేట ఛానల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రామారావు, అల్లు కిషోర్, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, కెఎస్ఎస్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెమిశీల హెచ్ఎంకు షోకాజ్ నోటీసు

**కొమరాడ/పార్వతీపురం, జూలై 22 మేజర్ న్యూస్ :** కొమరాడ మండలం కెమిశీల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి షో కాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కెమిసిల పాఠశాలను, పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆకస్మికంగా ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టీని తనిఖీ చేసిన ప్రాజెక్టు అధికారి సగానికి పైగా విద్యార్థులు హాజరు కాకపోవడాన్ని గమనించారు. మధ్యాహ్న భోజనంను పరిశీలించిన ప్రాజెక్టు అధికారి ఆహార పదార్థాల నాణ్యత, పరిమాణం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలను తయారు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల హాజరు పట్టితో సహా ఇతర రిజిస్టర్ల నిర్వహణ లేకపోవడం పట్ల ప్రశ్నించారు. పాఠశాల ఆవరణ తుప్పలు, డొంకలతో నిండి ఆహ్లాదకరంగా లేకపోవడాన్ని గుర్తించి ప్రధాన ఉపాధ్యాయుడిని ప్రశ్నించారు. కొమరాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అక్కడ నుండే ఫోన్ చేసి పరిసరాల శుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఆహారం తదితర అంశాల నిర్వహణ సంతృప్తికరంగా లేకపోవడంతో షో కాజ్ నోటీసు జారీ చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులను ఆదేశించారు. ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యాప్రమాణాలు, ఆహార వసతులు, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు తరచూ తనిఖీలు నిర్వహించి ఆశ్రమ పాఠశాలలు మంచి ప్రమాణాలతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పర్యటనలో భాగంగా మండలంలో గుండ - బిన్నిడి రహదారిని ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. ఎగువ గుండ - సవర గుండ రహదారిని కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పట్టలమ్మకి కుంకుమ పూజలు



**లక్కవరపుకోట జూలై 22 మేజర్ న్యూస్:** లక్కవరపు కోట మండల కేంద్రంలోని సంఘం వీధిలో గల గ్రామదేవత శ్రీ పట్టాలమ్మ అమ్మవారికి ప్రతి మంగళవారం నిర్వహించే పూజలో భాగంగా వేద పండితులు అక్కాజోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మ వారి అవతారం విశేషాలు ఆమె లీలలను శ్రీ హరి శర్మ భక్తులకు వివరంగా తెలియజేసారు

# మాటల గారడీల చంద్రబాబుకు ప్రజలు మోసపోయారు: బద్దుకొండ



**పూసపాటిరేగ, జూలై 22, మేజర్ న్యూస్:** చంద్రబాబు మోసపూరిత హామీలతోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పాలన పగ్గాలు చేపట్టాక చేపట్టిన సంక్షేమ పథకాల హామీలను గాలికి వదిలేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. మండలంలోని కనిమెళ్ళ, అల్లాడి పాలెం, కని మెట్ట, కందివలస, చింతపల్లి, కృష్ణాపురం, గోవిందపురం పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబద్ధాలు ఆగడం, ప్రజలను మోసాలు చేసి వంచించడం చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన బిజి అంటూ ఘాటుగా విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి సంక్షేమ రారాజుగా జగన్ గుర్తింపు పొందారంటూ గుర్తు చేశారు. అదే సమయంలో భయంకరమైన కరోనా వచ్చినప్పటికీ రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు పేదలకు సంక్షేమ పథకాలకు లోటు రానీయని విషయాన్ని ఈ సందర్భంగా బడ్డు కొండ వివరించారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఫోటోలను పెట్టి సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఇంటింటికి బాండ్లను ఇచ్చారని ఆ బాండ్లలో ఏ ఒక్క పథకం కూడా అమలు కాకపోవడంపై ప్రజలు కూటమి నాయకులు గ్రామాల్లోకి వస్తే వారిని నిలదీయాలన్నారు. భారతదేశ చరిత్రలోనే ముఖ్యమంత్రిగా జగన్ ఉన్న సమయంలో అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తే, ఆ పథకాన్ని కూటమి ప్రభుత్వం తల్లికి వందనంగా పేరు మార్చి ఈ పథకం లోకేష్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన అంటూ అబద్ధాలు ఆడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అంటూ బడ్డుకొండ మండిపడ్డారు . ఈ పథకం కూడా వైకాపా పోరాటం చేయడం వలనే హోరపోరా నిధులు తల్లులు కహతాల్లోకి వేసి కూటమి ప్రభుత్వం చేతుల దులుపుకుందంటూ మండిపడ్డారు 67 లక్షల మంది తల్లుల ఖాతాలకు నిధులు పడాల్సి ఉండగా 17 లక్షల మందికే నిధులు పడడం వలన మిగిలిన లబ్ధిదారులంతా మోసపోయారంటూ కూటమి ప్రభుత్వ పనితీరును తూర్పారబట్టారు. రైతు భరోసా విషయంలో కూడా ఒక్కో రైతుకు 20,000 పెట్టుబడి సాయం కింద వేయాల్సి ఉన్నప్పటికీ రెండేళ్ల అయినప్పటికీ పెట్టుబడి సాయం లేక రైతులు అప్పులు చేసి విత్తనాలు ఎరువులు కొనుక్కోవలసిన పరిస్థితి ఏర్పడిందంటూ కూటమి ప్రభుత్వ తీరును బడ్డుకొండ తప్పు పట్టారు. మహిళలకు అందించే ఉచిత బస్సు విధానంలో కూడా చంద్రబాబు మహిళలను మోసం చేసే పన్నాగం పన్నుతున్నారంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర మొత్తం మీద ఉచిత ప్రయాణం ఉంటుందని ఆశపడిన మహిళలకు సొంత జిల్లా సరిహద్దు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడే సమయం ఆసన్నమైందని ఈ విషయాలన్నింటినీ గ్రహించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటూ బడ్డు కొండ ప్రజలకు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల నియోజకవర్గం 100 కంపెనీలు తెచ్చి ఉపాధి కల్పిస్తానని నయవంచన చేసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నియోజకవర్గానికి ఎన్ని పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పించారు అని ప్రశ్నించారు. మాజీ ఎంపీ బెల్లాన్ని చంద్రశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చేక 14 నెలల కాలంలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలు విషయంలో కూడా ప్రజలను నయవంచన చేశారని, ఈ విషయంలో ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించాలన్నారు . ప్రీతి చోట తల్లికి వందనం లబ్ధిదారు నిధుల్లో భారీ కోత ఏర్పడిందని, అరకొర లబ్ధిదారులకు వేసిన నిధుల్లో కూడా రూ.8 వేలుకు మించి తల్లుల ఖాతాల్లోకి పడకుండా బాబు గారిడీలతో ప్రజలు మోసపోయారంటూ విమర్శించారు. మూడుసార్లు మోసాలతోనే చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, బాబు మోసాలను ప్రజలు గ్రహించి ఇప్పటికైనా మేలుకోవాలంటూ ఈ సందర్భంగా బెల్లానా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, మండల యువజన నాయకుడు మహంతి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లు రమేష్, చంటి రాజు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జనార్ధన రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నప్పన్న, నాయకులు నాగబాబు, త్రినాధరావు, ఎల్లన్న రెడ్డి, సర్పంచులు రవణ, సీతారాం, ముసలి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి ఎమ్మెల్యే బేబినాయన జన్మదిన శుభాకాంక్షలు



**బొబ్బిలి, జూలై 22, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు కి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆసుపత్రి కి వెళ్ళి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి వెన్నెల నాగరాజు, గోపాల్ రాయుడు పేట చానల్ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి రామారావు తదితరులు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# నిధుల దుర్వినియోగంలో నలుగురు కార్యదర్శులు సస్పెన్షన్



**సీతానగరం జులై 22 మేజర్ న్యూస్:** మండలంలోని జోగంపేట గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగంలో జరిగిన విచారణలో నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాలు జారీచేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధుల్లో అవకతవకలకు పాల్పడినందున విచారణలో రుజువు కావడంతో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీచేసినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే సర్పంచ్ చెక్ పవర్ ని కూడా గతంలో రద్దు చేసిన సంగతి తెలిసిందే. దానిని కూడా కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. సస్పెండ్ అయిన కార్యదర్శులలో గ్రేడ్‌బి4 కార్యదర్శి జి శ్రీనివాసరావు (కృష్ణరాయపురం గ్రామపంచాయతీ, సీతానగరం మండలం), గ్రేడ్ 4 కార్యదర్శి పి ధనలక్ష్మి (అలజంగి ,బొబ్బిలి మండలం), గ్రేడ్ 5 కార్యదర్శి టి కిరణ్ (వెంకట్రాయుడిపేట,పార్వతీపురం మండలం), గ్రేడ్ 5కార్యదర్శి జి. పైడిరాజు (కొయ్యన్నపేట, మక్కువ మండలం) ఉన్నారు. రూ.33,32,652/లు నిధులు దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలిందన్నారు. మండలంలో ఒకేదఫా నలుగురు కార్యదర్శులు సస్పెన్షన్ కావడంతో ఉమ్మడి జిల్లాల్లో దీనిపై సర్వత్ర చర్చించుకోవడం గమనార్హం.

# రాష్ట్రీయ రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన పోలీసు అధికారులు




**సీతానగరం జులై 22 మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి కూతవేటు దూరములో సీతానగరంబి చినబోగిలి గ్రామాల రాష్ట్రీయ రహదారి చినభోగిలి అండర్ గ్రౌండ్ పనులకు ఎదురుగా రైల్వే, ఆర్ అండ్ బి వంతెన పనులవలన పూర్తిగా పాడై ప్రమాదాలు జరుగుతున్న సంగతిని తెలుసుకున్న పోలీస్ అధికారులు స్పందించి మంగళవారం సాయంత్రం రోడ్డును వేయించారు. క్రషర్ బుగ్గి తెచ్చి గుంతలను కప్పారు. జేసీబి ద్వారా దగ్గరుండి పనులు చేయించారు. దీంతో ప్రయాణికులు సీతానగరం చినబోగిలి తదితర గ్రామస్తులు ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# ఎంఎస్‌యం ఈపార్క్ అభివృధి పేరుతో గిరిజనలు మోసం చేయుద్దు



**రామభద్రపురం జూలై 22 మేజర్ న్యూస్:** ఎం ఎస్ ఎం ఈ పార్క్ అభివృద్ధి పేరుతో గిరి పుత్రుల పొట్ట కొట్ట వద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మువ్వల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కాకర్లవలస కారేడువలస గిరిజనులతో కలసి ఎం ఎస్ఎం ఈ పార్కు వద్ద చేపడుతున్న పనులను పరిశీలించారు. ప్రభుత్వము గిరిజనులు సంప్రదించకుండా పార్కు అభివృద్ధి పేరుతో పచ్చని పంట పొలాలను లాక్కొని గిరిజనుల నోటిలో మట్టి కొట్టడం ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించారు. 20 సంవత్సరాల క్రితం ఏపీఐసీసీకి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 100 ఎకరాలు భూమి కేటాయించిందని ఇంతవరకు ఆ ప్రదేశంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని మరల తెలుగుదేశం ప్రభుత్వము ఇక్కడ శంకుస్థాపన చేసి ఇప్పుడు హడావిడి చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఇండస్ట్రియల్ పేరుతో అభివృద్ధి చేయడం మంచిదే అయినప్పటికీ స్థానికంగా ఉన్న గిరిజనులతో సంప్రదింపులు జరిపి పనులు చేపట్టాలని అన్నారు. అధికారులుతక్షణమే అక్కడ పనులను నిలుపుదల చేసి గిరిజనుల సమస్యను ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని కోరారు. ఆ భూములలో జీడి మామిడి ప్రత్తి తదితర పంటలు గిరిజనులు నాటారని అన్నారు. భూములు లాక్కోవడం వలన గిరిజనులు బతుకులు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామభద్రపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాంబర్కి రామకృష్ణ, రెండు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో గీతం కోర్సులు




**విశాఖపట్నం, జూలై 22, మేజర్ న్యూస్:** గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, ఫార్మశీ, నర్సింగ్, ఫిజియోథెరిపి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బిఎస్సి, ఎమ్మెస్సీ, బిఎ, బికామ్, ఎమ్ఎ వంటి కోర్సులను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్వహిస్తున్నామని, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామని గ్రీతం ప్రో- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. “దీక్షారంభ్” పేరిట నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా కోర్సులలో మార్పులు చేస్తూ విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచడానికి పలు ఐటి మరియు ఔషధ పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని ఆయన వెల్లడించారు. కేంద్రప్రభుత్వ నూతన విద్యా విధానానికి అనుగుణంగా యుజి స్థాయిలో విద్యార్థులను పరిశోధనలకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం బోధనతో పాటు పరిశోధనలకు సమాన ప్రాధాన్యత ఇస్తోందని అందుకు గాను రూ.100 కోట్లతో మూర్తి ప్రయోగశాలలను అభివృద్ధి చేశామని వెల్లడించారు. గీతం ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్ కోర్సులకు ప్రత్యేకించి కెరీర్ గైడెన్స్ విభాగాలు పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థులు గీతంలోని సధుపాయాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ కోర్లులలో కేస్ స్టడీస్ ఆధారంగా విద్యార్థులు బోధన చేస్తున్నామన్నారు. నేషనల్ స్టాక్ ఎక్సెంజ్ సహకారంతో విద్యార్థులకు ఆర్థిక అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి మాట్లాడుతూ సీనియర్ ప్రొఫెసర్‌ల పర్యవేక్షణలో డిగ్రీ కోర్సులను బోధించడం విద్యార్థులకు అరుదైన అవకాశం అని తెలిపారు. గీతం అకడమిక్ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రాధిక, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సత్యదేవ్, స్కూల్ ఆఫ్ టెక్నాలిజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్, కంప్యూటర్ సైన్స్ డీన్ డాక్టర్ అరుణ్‌కుమార్, స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్ ఆయా విభాగాధిపతులు, సీనియర్ ప్రొఫెసర్‌లు గీతం కోర్సుల ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

# అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పంచకర్ల



**సబ్బవరం, జూలై 22, మేజర్‌న్యూస్:** మంగళవారం సబ్బవరం మండలం లో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఈనెల 24 వ తారీకువిడుదలవుతున్నహరిహర వీరమల్లు సినిమా సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పోరాట యోధుడి చరిత్రను ఈ రాష్ట్రం, దేశంలోని ప్రజలందరికీ చరిత్రను తెలియజేయడంతో పాటు రికార్డులు సృష్టించడం ఖాయమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా ఆ సినిమా విజయవంతం కావాలని కోరుతూ పెందుర్తి,సబ్బవరం, పరవాడ లోని వీరాంజనేయ స్వామి వారు,పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టి భారీగా మందు గుండు సామాన్లతో సంబరాలు చేసి పవన్ కళ్యాణ్ సినిమా అంటే వినోదంతో పాటు ప్రజలకు ఏదో ఒక మెసేజ్ ను కూడా తెలియజేసే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఒక పక్క ప్రజలకు మంచి చేయడం కోసం ప్రతిక్షణం ఉపముఖ్యమంత్రిగా పనిచేస్తూ, మరోపక్క తన వృత్తిలో భాగంగా ప్రజలకు ఉపయోగపడేలా, వినోదాన్ని పంచేలా సినిమాల్లో నటిస్తూ పవన్ కళ్యాణ్ చేస్తున్న కష్టానికి, ఎల్లుండి ఫలితం రానుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత విడుదలవుతున్న మొదటి సినిమా అవడం వలన అటు అభిమానుల్లోనూ, ప్రజల్లోనూ జనసేన కార్యకర్తల్లో నూ ఈ సినిమాపై ఒక అంచనా ఏర్పడిందని, దానికి ఏమాత్రం తగ్గకుండా హరిహర వీరమల్లు సినిమా ప్రజల ఆదరణ పొందుతుందని ఆయన అన్నారు,ఈ యొక్క కార్యక్రమంలో సబ్బవరం మండలం నుండి మండల పార్టీ అధ్యక్షులు కర్రీ కనకరాజు , ఇందల రమణ , సాలపువెంకటేశ్వరావు ,బోకం సోము నాయుడు , బైలపూడి దేముడు బాబు , మామిడి శంకర్రావు , మామిడి లక్ష్మి కొండా జి , గొర్లి నూకరాజు ,జిల్లా శ్రీనివాసరావు ,గొర్ల అప్పలరాజు ,ఉగ్గిన రాము ,సింగంపల్లి శ్రీనివాసరావు , గండి దుర్గాప్రసాద్ , బంతి కోళ్ల పద్మా, సబ్బవరపు రవి , వెన్నెల నరేష్ , బయలపూడి హరి గోపాల్ ,కరణం కుమార్ స్వామి , శేఖర్ , కంచిపాటి రాంబాబు ,ప్రసాద్ , మంగరాజు , ఆడారి వెంకట , బల్ రెడ్డి ప్రసాద్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా
# డాక్టర్ బొల్లవరపు రత్న భరత్



**పాయకరావుపేట, జులై 22, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాయకరావుపేటకు చెందిన దంత వైద్యులు బొల్లవరపు రత్న భరత్ నియమితులయ్యారు. ఈ మేరకు రత్న భరత్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. రత్న భరత్ గతంలో యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా, పి.ఎం.జె.కే.కే.వై.రాష్ట్ర అధికార ప్రతినిధిగా పని చేశారు. ఈ సందర్భంగా రత్న భరత్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కేతినేని సురేంద్రమోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రత్న భరత్ కు పదవి రావడం పట్ల బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచంట శ్రీకాంత్, బిజెపి నాయకులు దాసరి జగదీష్, వేముల వెంకటేశ్వరరావు,రాజు,కలిగట్ల మూలస్వామి, సూరిబాబు స్వామి, రాంబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బదిలీపై వెళ్లిన వారికి సర్పంచ్ చేతుల మీదుగా సన్మానం



**సబ్బవరం, జూలై 22, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం పెద్ద గొల్లలపాలెంసచివాలయంలో ఇటీవల విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన వారికి సర్పంచ్ మోపాడ అప్పారావు చేతుల మీదగా వారికి సాలువ కప్పి బొకే ఇచ్చి సత్కారం చేశారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో మండలాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి



**రావికమతం, జూలై 22, మేజర్‌న్యూస్:** సూపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఇటీవల మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న కోమటి శంకర్రావు ముమ్మరంగా కృషి చేస్తున్నా మని మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం మండలం పూర్తిగా వెనుకబడిపోయింది. కేవలం 21 శాతం ఇల్లు మాత్రమే పార్టీ కార్యకర్తలు సందర్శించగలిగారు. 61 పోలింగ్ బూత్ లకు 10 పోలింగ్ బూత్ లలో ఒక్క ఇంటిని కూడా ఇంతవరకు సందర్శించలేదు. ఈ నేపథ్యంలో పార్టీ బాధ్యతలు భుజానికి ఎత్తుకున్న తాను తట్టబంద, తోటకూరపాలెం మేడివాడ, దొండపూడి తదితర గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల కార్యకర్తల ను సమన్వయపరిచి తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.. ఈనెల 15వ తేదీ నాటికే. చినపాచిల, కొమిర పంచాయతీలలో నూరు శాతం ఇళ్లను సందర్శించి ఏడాది కాలంలో చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం తదితర కార్యక్రమాలను వివరించి ఆయా గ్రామస్తులచే మన్ననలు పొందమన్నారు.

## సబ్ స్టేషన్‌లోకి ప్రవేశించిన వర్షపునీరు

### భయం గుప్పెట్లో సిబ్బంది



**రావికమతం, జులై 22, మేజర్‌న్యూస్:** మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లోకి నీరు ప్రవేశించింది. దీంతో సబ్ స్టేషన్ లో ఉన్న విద్యుత్ సామాగ్రి నీట మునిగేయి. ఈ సమయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది భయంతో కార్యాలయంలోకి వెళ్లిపోయారు. వర్షపు నీటికి విద్యుత్ సరఫరా అయిన ఎడల ఎక్కడ షాక్ గురి అవుతామోనని భయంతో బిక్కు బిక్కు మని గడిపారు. సబ్ స్టేషన్ కు ఆనుకొని ఉన్న కింతలి రోడ్డు ఇటీవల కాలంలో ఎత్తు చేయడంతో సబ్ స్టేషన్ లోతట్టు గా మారి వర్షం కురిస్తే జలమయమవుతుందని సిబ్బంది తెలిపారు. ప్రమాదం తలత్తకముందే విద్యుత్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది కల్పించుకొని సబ్ స్టేషన్ లోకి నీరు ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరారు.

## ఎట్టకేలకు డ్రైనేజీలో చెత్త తొలగింపు




**రావికమతం, జూలై 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి నుంచి హైస్కూల్ వరకు ఉన్న రహదారిలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను మంగళవారం తొలగించారు. ఈ డ్రైనేజీ ని పై సిమెంట్ పలకలు పేర్చి దీనిపై దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా డ్రైనేజీని శుభ్రం చేయడానికి పారిశుధ్య సిబ్బందికి అనుకూలించలేదు. ఫలితంగా డ్రైనేజీ మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి ఇళ్ల లో వాడుకనీరు రోడ్డుపైకి చేరుకొని తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. దీనిపై పంచాయతీ కార్యదర్శికి, డిప్యూటీ ఎండిఓ సీతారామ స్వామికి ఫిర్యాదులు అందడంతో ఈనెల 17న డ్రైనేజీని డిప్యూటీ ఎండిఓ పరిశీలించారు. జెసిబి సహాయంతో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శి ఎస్ కృష్ణమోహన్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం అక్రమణం తొలగించి డ్రైనేజీని శుభ్రం చేస్తున్నారు.

## సమస్య తెలిసిన వెంటనే స్పందించిన కెల్లా



**ఆరిలోవ, జులై 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు అన్న క్యాంటీన్ దగ్గర గల అంగన్వాడి కేంద్రం వద్ద మొక్కలు విపరీతంగా పెరిగిపోవడం వలన స్థానిక కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ కి అంగన్వాడీ టీచర్లు ఫిర్యాదు చేశారు.వెంటనే స్థానిక కార్పొరేటర్ స్పందించి జీవీఎంసీ ఉద్యాన విభాగం అధికారులకు తెలియజేసిన వెంటనే స్పందించి మొక్కల కొమ్మలను కొంతమేర నరికి సరి చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో చిన్న చిన్న మొక్కలను తీసి ఆ ప్లేసును శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వడిసెల శ్రీను, అడ్డూరీ వెంకటరమణ, పైడ్రాజు, అప్పారావు, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.


## శాకంబరిగా దర్శనమిచ్చిన వాసవి మాత



**రావికమతం, జులై 22, మేజర్‌న్యూస్:** స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత మంగళవారం శాఖంబరిగా దర్శనమిచ్చింది. ఆషాడ శుద్ధ త్రయోదశి సందర్భంగా అమ్మవారిని కాయగూరలు, పండ్లుతో అలంకరించారు. ఈ సందర్భంగా వాసవి మాతకు నక్షత్ర హోరతి ఇచ్చారు. భక్తులు అమ్మవారికి వివిధ రకాలైన స్వీట్లు ఆషాడ కానుకగా సమర్పించారు.

# హెచ్ ఈ (హెల్త్ ఎడ్యుకేటర్) నిర్లక్ష్యానికి మందేది?

- ఏ జాడలేని హెచ్ ఈ మంగమ్మ
- ఏ అధికారులు ప్రశ్నిస్తే చస్తా కేసులు పెడతా, నా భర్త విలేకరి అని బెదిరింపు
- ఏ మెమో జారీ చేసిన ఆమె డోంట్ కేర్
- ఏ పి హెచ్ సి లోనే ఇన్స్టాగ్రామ్ రీల్స్ ఆమె ప్రత్యేక
- ఏ ఎమ్మెల్యే శిరీష వద్దకు చేరిన గోవిందపురం పిహెచ్ సి పంచాయతీ
- ఏ ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు మౌనం ఎందుకో


Dumpala Mangamma (Health Educator) month of November 2024 employee no 0107805

| Date | Day Type | Attendance | In-Time | Mid-Time | Out-Time | Late Durat | Early Leave |
|---|---|---|---|---|---|---|---|
| 01 Nov 2024 | W | P | 08:06 AM | 01:29 PM | - | - | - |
| 02 Nov 2024 | W | P | 09:10 AM | 12:36 PM | 04:06 PM | 00:10:55 | - |
| 03 Nov 2024 | WO | L | - | - | - | - | - |
| 04 Nov 2024 | W | P | 09:13 AM | 01:04 PM | 04:02 PM | 00:13:31 | - |
| 05 Nov 2024 | W | L | - | - | - | - | - |
| 06 Nov 2024 | W | P | 08:53 AM | 10:01 AM | 04:21 PM | - | - |
| 07 Nov 2024 | W | P | 08:51 AM | 02:01 PM | 04:40 PM | - | - |
| 08 Nov 2024 | W | P | 08:33 AM | 01:24 PM | - | - | - |
| 09 Nov 2024 | W | OP | 09:20 AM | 10:39 AM | 05:01 PM | 00:20:47 | - |
| 10 Nov 2024 | WO | L | - | - | - | - | - |
| 11 Nov 2024 | W | OP | 08:53 AM | 09:52 AM | 04:03 PM | - | - |
| 12 Nov 2024 | W | P | 08:43 AM | 03:19 PM | 04:45 PM | - | - |
| 13 Nov 2024 | W | P | 09:08 AM | 02:01 PM | 04:52 PM | - | - |
| 14 Nov 2024 | W | P | 08:33 AM | 12:44 PM | 04:35 PM | - | - |
| 15 Nov 2024 | W | L | - | - | - | - | - |
| 16 Nov 2024 | W | OP | 08:48 AM | 11:58 AM | 04:29 PM | - | - |
| 17 Nov 2024 | WO | L | - | - | - | - | - |
| 18 Nov 2024 | W | OP | 08:51 AM | 12:33 PM | 05:17 PM | - | - |
| 19 Nov 2024 | W | OP | 09:01 AM | 12:36 PM | 03:54 PM | - | - |
| 20 Nov 2024 | W | L | - | - | - | - | - |
| 21 Nov 2024 | W | P | 08:32 AM | 02:01 PM | 04:31 PM | - | - |
| 22 Nov 2024 | W | P | 08:40 AM | 01:30 PM | 04:38 PM | - | - |
| 23 Nov 2024 | W | OP | 09:11 AM | 01:49 PM | 05:42 PM | 00:11:06 | - |
| 24 Nov 2024 | WO | L | - | - | - | - | - |
| 25 Nov 2024 | W | P | 10:23 AM | 12:54 PM | 06:07 PM | 01:23:58 | - |
| 26 Nov 2024 | W | OP | 09:05 AM | 03:05 PM | 07:17 PM | - | - |
| 27 Nov 2024 | W | L | - | - | - | - | - |
| 28 Nov 2024 | W | L | - | - | - | - | - |
| 29 Nov 2024 | W | OP | 09:10 AM | 02:07 PM | 04:34 PM | 00:10:34 | - |
| 30 Nov 2024 | W | P | 09:41 AM | 04:56 PM | 04:56 PM | 00:41:10 | - |

op - 7

Medical Officer
Primary Health Centre
Govindapuram
Srikakulam Dist (A.P)

**కొత్తూరు, జూన్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ ఈ (హెల్త్ ఎడ్యుకేటర్) దుంపల మంగమ్మ విధులకు ఎప్పుడు వస్తారో ఇప్పుడు వెళ్తారు తెలియక ఎంతో మంది అవస్థలు పడుతున్నారు. ఆమెకు ఇష్టం వచ్చినప్పుడు విధులకు వస్తారు, సాయంత్రం నాలుగు గంటల వరకు పిహెచ్సిలో ఉండవలసి ఉన్న ఆమెకు నచ్చినపుడు ట్రైన్ కి వెళ్లి రైల్లోనే బయోమెట్రిక్ వేస్తారని హెల్త్ ఎడ్యుకేటర్ సమయపాలన పాటించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమె బయోమెట్రిక్ ఇన్ మరియు అవుట్ ఎప్పుడు సమయానికి వేయరని, విధులు సక్రమంగా నిర్వహించాలని బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ ఎడ్యుకేటర్ ని నియమించిన ప్రతిఫలం లేదని స్థానికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. వేతనం ఒకచోట తీసుకుంటూ విధులు గోవిందపురం నిర్వహిస్తూ యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ రీల్స్ చేసి సిబ్బందికి లైకులు కొట్టమని బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామాలలో నేషనల్ ప్రోగ్రామ్స్ తో పాటు ఆరోగ్యం పై, ఐ యు డి పై అవగాహన కల్పించాల్సిన హెచ్ ఈ నేటి వరకు అటువంటి ప్రయత్నం చేయడం లేదని కొన్ని కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని సార్వత్రిక విమర్శలు ఉన్నాయి. విధులు బయోమెట్రిక్ విధానంపై వైద్యాధికారులు ప్రశ్నిస్తే చస్తామని, కేసులు పెడతానని , మా భర్త ఓ పత్రికకు విలేకరిని బెదిరిస్తున్నట్లు సమాచారం. ఆమెకు మెమో జారీ చేసిన తీరు మారలేదని వైద్య సిబ్బంది నుండి సమాచారం. హెచ్ ఈ తీరుతో వైద్య సిబ్బంది అంతా మోకుమ్మడిగా సెలవులు పెట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. హెచ్ ఈ పనితీరు పనితీరుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన, ఈ పంచాయతీ పలాస ఎమ్మెల్యే శిరీష వద్దకు వెళ్లిన ప్రతిఫలం లేదని తెలుస్తోంది. గోవిందపురం పిహెచ్సిలో ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నది ప్రశ్నార్ధకంగా మారింది. హెచ్ఈ నిర్లక్ష్యానికి అధికారులు మందు ఎప్పుడు వేస్తారో తెలియని పరిస్థితిగా మారిందని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి హెల్త్ డికెటర్ పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## న్యాయ సేవాధికారి ఆకస్మిక తనిఖీ

**- చిల్డ్రన్ హోమ్‌లో మౌలిక సదుపాయాల పరిశీలన**



**గార, జూలై 22, మేజర్‌న్యూస్:** శ్రీకూర్మం పరిధిలోని నవజీవన చిల్డ్రన్ హోమ్, శిశు గృహం, బాలసదనంలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్-కమ్-జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా సూచనలతో కార్యదర్శి కె.హరిబాబు ఈ తనిఖీ నిర్వహించారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, వారి పరిస్థితులపై సమగ్రంగా ఆరా తీశారు. పిల్లలతో ప్రత్యక్షంగా ముచ్చటించి, న్యాయ పరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంలో అడ్వకేట్ జి.ఇందిరా ప్రసాద్ పాల్గొన్నారు.

## మెట్టు వ్యవసాయ రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేస్తే ప్రభుత్వ సహకారం



**కోటబొమ్మాళి, జూలై 22, మేజర్‌న్యూస్:** మెట్టు వ్యవసాయం ఉన్న రైతులు వరి పంటలకు బదులు ఇతర పంటలు సాగు చేసేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం నుండి సహకారం అందిస్తామని మండల వ్యవసాయ అధికారి ఎస్ గోవిందరావు తెలిపారు. మండలం కొత్తపల్లిలో గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు కలుపు యాజమాన్యం, ఎరువులు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను పంపిణీ చేశారు. రైతులకు వరి సాగులో కలుపు నివారణ అదితర అంశాల గూర్చి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బి. అరుణ, వివిఎ సాయికిరణ్ రైతులు పాల్గొన్నారు.

## అనాథ చిన్నారులను ఆదుకున్నారు..



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది గ్రామానికి చెందిన బండి కృష్ణ, స్వాతి దంపతులకు మోహిని, యోగిత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లి స్వాతి క్యాన్సర్ తో , తండ్రి కృష్ణ బైక్ ప్రమాదం మృత్యువాత పడడం తో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం వాళ్ళు వెంటనే స్పందించి పలువురు దాతల ద్వారా సేకరించిన 50,000 రూపాయలు చిన్నారులకు అందజేసి.. ఇద్దరు పిల్లల పేరున ఫిక్సిడ్ డిపోజిట్ చేయమని గ్రామ సర్పంచ్ యమ్.రాము ని కోరినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదలైన చిన్నారులకు ప్రతిఒక్కరు సామాజిక స్పృహతో ముందుకు వచ్చి సాయం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు, సంఘ సభ్యులు యన్ సింహాచలం, ధర్మపు పూర్ణాచారి, పిల్లల రమేష్, ఉంగరాల గోవిందరావు పాల్గొన్నారు.

# సుపరిపాలన ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యంద

## : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూలై 22, మేజర్‌న్యూస్:** ప్రజలే నా బలం, బలగమని, నేను అందరివాడినని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు మంగళవారం గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగముగా నగర కార్పొరేషన్ పరిధి 31,32,34 వార్డులలో పర్యటించి, ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ, తల్లికివందనం నిధులు అందాయో, లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నన్ను అభిమానించే ప్రజలు, కార్యకర్తల కోసం, నిర్విరామంగా పని చేస్తానని, నన్ను నమ్మి ఎమ్మెల్యే స్థానంలో నిలబెట్టిన ప్రజలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు, వారు, వీరు అనే తేడా లేకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ, సమస్య పరిష్కారాన్ని సుగమనం చేస్తానన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులనే విషయం మరిచిపోవద్దని, నేను మీ కుటుంబంలో ఒకరినని, కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వమని, ఎక్కడ కష్టముంటే, అక్కడ నేనుంటానని హామీనిచ్చారు. సుపరిపాలన తొలిఅడుగు ఒక మంచి ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ బాబు లు ఆచరగమనం చేశారని, నేరుగా ప్రజలవద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని, కొన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించగలుగుతున్నామన్నారు. సుపరిపాలన ఒక్క టీడీపీ తోనే సాధ్యమని, కూటమిప్రభుత్వం ఏడాదికాలంలో చేసిన అభివృద్దే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉండే నాయకులు, వార్డు ఇన్చార్జ్ లు, క్లస్టర్ ఇన్చార్జిలు, భూతు ఇన్చార్జులు టీడీపీ ఇతర న్యాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు



**మునగపాక, జులై 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల కాంప్లెక్స్ లో మంగళవారం.జరిగిన ఉపాధి హామీ పథకం సామజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంనకునియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇది అద్భుత పథకం అని,వలసలు నివారించి పేదలకు పని కల్పించడం పథకం లక్ష్యం. ఇప్పుడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కూడా ఈ పథకం ఎంతగానో దోహద పడుతుంది అన్నారు. అధికారులు, సిబ్బంది చిత్త శుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత అధికారులు ప్రజలదేనని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు,ఎటువంటి రాజకీయాలకు తావులేకుండా పథకాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు, ఎంపీడీవో ఎం ఉషారాణి, జేఈ ఎం ఎన్ గులాబ్ , కూటమి నాయకులు టెక్కలి పరశు రాం, దొడ్డి శ్రీనివాసరావు, మల్ల కాళేశ్వరరావు, కాళ్ళ చంద్రమోహన్, బొడ్డేడ అప్పలనాయుడు, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజలు సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉపాధిపనులు పరిశీలించిన కేంద్ర బృందం



**సంతబొమ్మాళి, జూలై 22, మేజర్‌న్యూస్:** నేషనల్ లెవల్ మోనటింగ్ టీం రాజస్థాన్‌కు చెందిన హెచ్ఆర్ ఎం బృంద సభ్యులు సునీల్‌బంతా, నామాసింగ్ బృందం మండలంలోని బోరుభద్ర, ఉమిలాడ పంచాయితీలో మంగళవారం పర్యటించారు. ఆయా పంచాయితీల్లో ఉపాదిహెూమి కూలీలు డ్వాక్రా మహిళలు, గృహనిర్మాణ పనులు లబ్దిదారులతో ముచ్చటించారు. ఉపాధి పనులు గ్రామానికి ఎంత దూరంలో చేస్తున్నారు, బిల్లు అందుతున్నాయా అన్ని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధిహెూమి పనులు డబ్బులు ఎలా వస్తున్నాయి ఉపయోగపడుతున్నారో ప్రశ్నిస్తున్నారు. ఉపాధిహామీ పనుల ద్వారా అందుతున్న డబ్బులు తమ పిల్లల విద్యతో పాటు కుటుంబ పోషణకు ఉపయోగపడుతున్నాయన్నారు. స్వయంశక్తి సంఘాలు ఎలా పనిచేస్తున్నాయి. రుణాలు సకాలంలో అందుతున్నాయా ఆ రుణాలతో ఎటువంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు చేస్తారో అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధిహెూమి పథకం ద్వారా పనులు జరిగి కమ్యూనిటీ లాభదాయకంగా ఉన్నాయా అంటూ పశ్నించారు. అనంతరం క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఉపాధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సుదాకర్, ఎంపిడివో జయంత్ ప్రసాద్. ఇన్చార్జ్ డిప్యూటి ఎంపిడివో. సిధార, ఏపివో నర్సింహమూర్తి హరిప్రసాద్, పంచాయితీ కార్యదర్శి రమేష్ ఏపియంలు శ్రీనివాసరావు, సూర్యనారాయణలు, మండల ఇంజనీరింగ్ అధికారి అంజిత్ కుమార్ పాల్గున్నారు.

## తిమ్మరాజుపేటలో అంగన్వాడీ ఉద్యోగంపై కలకలం

### క్లారిటీ ఇచ్చిన అధికారులు




**అచ్యుతాపురం, జూలై 22, మేజర్‌న్యూస్:** తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన మహిళ అంగన్వాడీ కార్యకర్తగా తాను ఎంపిక కాలేదని ఆరోపిస్తూ మంత్రి సునీత శిబిరం వద్దకు వెళ్లి నిరాహార దీక్ష చేపట్టింది. ఎంపిక ప్రక్రియలో అసమానతలు జరిగాయని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించారు. తహసీల్దార్ మరియు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి ఆమెను శిబిరంలో కలుసుకొని ఎంపిక విధానం, రిజర్వేషన్ ప్రక్రియ, అర్హతలు తూచతూచి వివరించారు. పోస్టుకు సంబంధించి ఎంపిక పూర్తిగా నియమ నిబంధనల ప్రకారమే జరిగిందని స్పష్టం చేశారు. తదుపరి పంచాయితీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఎస్. భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపికైన అంగన్వాడీ కార్యకర్త భారతి సంబంధిత సర్టిఫికెట్లు, అర్హతలు అన్నీ సరైనవేనని, ఎంపికలో ఎలాంటి లోపాలు లేవని వారు స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో కొన్ని వ్యక్తులు కులపరంగా ఆరోపణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామంలోనిఓ కుల పెద్దలు వీటిని ఖండించారు. ఎంపిక తార్కికంగా, పారదర్శకంగా జరిగిందని, ఆరిపోవుతున్న వాదనలకు ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. వారు ఆమెను దీక్ష విరమించాల్సిందిగా కోరారు. ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారినప్పటికీ, అధికారుల తక్షణ స్పందన, గ్రామ పెద్దల సమన్వయంతో ఉద్రిక్తత తొలగి, సమస్య పరిష్కార దిశగా సాగినట్లు గ్రామస్థులు భావిస్తున్నారు.

## పండగలులా ఆవేటి వారాలు..



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని తమ్మయ్యపేట, ఆదివారం పేట, బజారు వీధి ప్రాంతాలలో మంగళవారం నిర్వహించిన ఆవేటి వారాలు సందర్భంగా స్థానిక యువకులు విశేష వేషధారణతో నాట్యాన్ని ప్రదర్శించడం పలువురిని ఆకర్షించింది. అంగరంగ వైభవంగా నిర్వహించిన అమ్మవారి ముర్రాటుల కార్యక్రమంలో ఈ యువకులు ప్రదర్శించిన నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవాలను ఎంత ఘనంగా నిర్వహించినందుకు స్థానికులు యువతను, వీధి పెద్దలను అభినందించారు.

## ఘనంగా తాజుద్దీన్ బాబా ఔలియా 72వ చందనోత్సవం



**అక్కయ్యపాలెం, జులై 22, మేజర్‌న్యూస్:** అక్కయ్యపాలెం జాతీయ రహదారి సమీపంలో వున్న తాజ్ బాగ్ దర్గా లో హాజరత్ తాజుద్దీన్ బాబా72 చందానోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. చందనోత్సవం కార్యక్రమం లో భాగంగా ఉదయం 10 గంటలకు తాజ్ బాగ్ దర్గా నుండి కోటవీధి లో ఉన్న హాజరత్ ఇషాక్ మదని ఔలియా దర్గా కు చేరుకొని, తిరిగి మధ్యాహ్నం అక్కయ్యపాలెం తాజ్ బాగ్ దర్గా కు చేరుకొంది. ఈ సందల్ ఊరేగింపు లో ఫకీర్ మేళా, బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణ గా భక్తులను ఆకట్టు కుంది. రాత్రి తాజ్ బాగ్ దర్గా లో గల హాజరత్ తాజుద్దీన్ నిషాని పై సందల్ పూసి, చాదర్ (పవిత్ర వస్త్రం) వేసి గులాబీ పువ్వులు సమర్పించారు. ప్రత్యేక ప్రార్థనలుఫాతేహ, అనంతరం, సలాతు సలాం, ప్రసాద వితరణ తో చందానోత్సవం వైభవం గా జరిగింది. చందానోత్సవం కార్యక్రమం లో హిందూ, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తాజ్ బాగ్ ఉర్సు కమిటీ ప్రతినిధులు ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## మునగపాకకు క్రీడా ఇండోర్ స్టేడియం కేటాయించాలి



**మునగపాక, జులై 22, మేజర్‌న్యూస్:** మునగపాక గ్రామీణ యువజన మందిరం క్రీడా విభాగం అధ్యక్షులు పెంటకోట విజయ్ మునగపాక కి క్రీడా ఇండోర్ స్టేడియం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అజార్టీ క్రీడా విభాగ మంత్రివర్యులు కలిసి స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియం ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది దీనికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు సమక్షంలో కోరడం జరిగినది మండల హెడ్ క్వార్టర్ కావున మండలంలో ఎక్కువ మంది క్రీడాకారులు, యువకులు ఉన్నందున ఇండోర్ స్టేడియం నిర్మించాలని కోరారుఈ కార్యక్రమానికి రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీను, జిల్లా తెలుగు మహిళ మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు,మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం,క్లస్టర్ ఇంచార్జ్ కాంద్రేగులశంకర్రావు,ఉల్లింగుల గోవింద,మండల ఐటీడీపీ అధ్యక్షులు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులను కలిసిన కర్ణం ధర్మశ్రీ



**అచ్చుతాపురం, జూలై 22, మేజర్‌న్యూస్:** యలమంచిలి వైసీపీ సమన్వయ కర్త, మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సీనియర్ రాజకీయ నాయకుల నియోజకవర్గంలో ఉన్న పార్టీ శ్రేణులును పెద్దలని కలసి వారి ఆశీస్సులు తీసుకున్నారు మంగళవారం .అచ్చుతాపురం మండలం, మార్టూరు గ్రామంలో స్వర్గీయ కేకేవి రాజు తనయులు బాబ్జీబాబు ప్రెసిడెంట్ రమేష్ బాబుని, ఎంపీటీసీ లక్ష్మి మరియు కే కే వి రాజు బంధువులను.స్వర్గీయ కోన అప్పారావు తనయులు కోన బుజ్జి మరియు పెదపాడు వాళ్ళ బంధువులని కలసి వాళ్ల సహకారాన్ని కోరడం జరిగింది.

హరిపాలెం సీనియర్ నాయకులు మారిశెట్టి సూర్యనారాయణ ఎమ్మెస్ మరియు పార్టీ పెద్దలని కలసి ఆశీస్సులు పొందారు, అలాగే రాంబిల్లి మండలం, దిమిలి గ్రామంలో నాయకులు రాజకీయ కురువృద్ధుడు పప్పల చలపతిరావును ధర్మశ్రీ అత్త కుటుంబీకులను కలసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. యలమంచిలి టౌన్ రాజకీయ ఉద్దండులు స్వర్గీయ కొఠారి రాంబాబు కుటుంబీకులని కలసి సహకారం, ఆశీస్సులు కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం జడ్పిటిసి లాలం రాంబాబు, పార్టీ ప్రెసిడెంట్ శంకరావు, మాజీ ఎంపీపీ శ్రీనివాసరాజు , రాంబిల్లి జడ్పిటిసి దూళి నాగరాజు, రాంబిల్లి వైఎస్ఆర్ పార్టీ.నాయకులు నెట్టెం సత్యనారాయణ, ఎలమంచిలి మాజీ ఎంపీపీ ఎర్రయ్య దొర, వైస్ చైర్మన్ గుప్తా, బెజవాడ నాగేశ్వరావు , గోకివాడ వెంకటసూరి మాస్టర్, కౌన్సిలర్స్ పిళ్ళ త్రినాథ్, రాపేటి సంతోష్, కొఠారు కొండబాబు, నానేపల్లి చిరంజీవి, కొఠారు కోటి, పక్కుర్తి శంకర్, కొఠారు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..!

# గారలో కలెక్టర్ పర్యటన.. పీ4 సర్వే పై ఆరా



గార, జూలై 22, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మండలంలోని గార గ్రామంలో పి-4 యాప్ సర్వే కార్యక్రమాన్ని సమీక్షించారు. గ్రామస్థులతో మాట్లాడి, యాప్ ద్వారా కుటుంబాల సమాచారం సేకరణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు బంగారు కుటుంబాలను సందర్శించి, వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. అధికారులను సర్వేలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలని ఆదేశించారు. తరువాత కలెక్టర్ కొత్తూరు సైరిగాం ఎంపీ యు పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులతో ముచ్చటించి, వారితో చదువుల గురించి ప్రశ్నించారు. విద్యార్థుల హోం వర్క్ పుస్తకాలు, తరగతి పుస్తకాలను పరిశీలించి బోధన ప్రమాణాలను తెలుసుకున్నారు. విద్యార్థులు సమాధానాలు చెప్పిన తీరును ప్రశంసించారు.పాఠశాల భవనం, తాగునీటి సౌకర్యాలు, మిడ్‌డే మీల్ వంటగది, టాయిలెట్ల పరిశుభ్రత తదితర అంశాలను కూడా ఆయన సమీక్షించారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా బోధన పద్ధతులను అవలంబించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పి ఫోర్ సర్వే పై కార్యదర్శులు వీఆర్వోలకు శిక్షణ...



నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట, పోలాకి మండలాల పంచాయతీ కార్యదర్శులకు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరం నందు ఫోర్ సర్వే నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలనుసారము సర్వేను విజయవంతం చేయాలని, కుటుంబ సర్వేలో పాటించవలసిన విధి విధానాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో వివరించారు. ప్రతి ఇంట నిర్వహిస్తున్న సర్వేలో కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్, నరసన్నపేట పోలాకి మండలాల తాహసిల్దారు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## కడుము హైస్కూల్ సందర్శించిన డి ఇ ఓ తిరుమల చైతన్య



కొత్తూరు, జూలై 22, మేజర్‌న్యూస్: మండలంలోని కడుము జిల్లా పరిషత్ హైస్కూల్ జిల్లా విద్యాశాఖాధికారి యస్ తిరుమల చైతన్య మంగళవారం సందర్శించారు. పాఠశాల నిర్వహణ, పాఠ్యాంశాలు పరిశీలించారు. 8, మరియు 20 వ తరగతుల విద్యార్థుల స్టడీస్ ను తనిఖీ చేశారు. సాంఘిక శాస్త్రం మరియు తెలుగు విద్యాబోధన తీరు పరిశీలించిన తర్వాత ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల నిర్వహణ పై హెచ్ యం తో సహా ఉపాధ్యాయుల ను డి ఇ ఓ అభినందించారు.

## శక్తి యాప్‌తో మహిళలకు సంపూర్ణ రక్షణ



నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి డివిజన్ శక్తి టీం ఇన్చార్జి ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలోని శక్తి టీం సభ్యులు విద్యార్థులకు యాప్ సాంకేతిక పరిజ్ఞానం, పనితీరుపై అవగాహన కల్పించారు. మహిళలకు ఆపద సమయంలో శక్తి యాప్ ఆపన్న హస్తం అందిస్తుందని, యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్స్ సమాచారాన్ని వేగవంతంగా చేరవేసి రక్షణ వ్యవస్థను సంపూర్ణంగా అందిస్తుందని విశిదీకరించారు. ప్రతి మహిళా చరవాణిలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. శక్తి యాప్ తోడు మన వెంట ఒక పోలీస్ ఎల్లప్పుడూ పహారా ఉన్నట్లేనని వివరించారు. మహిళలు నిర్భయంగా తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు శక్తి యాప్ సహకరిస్తుందని అన్నారు. శక్తి యాప్ ఎల్లప్పుడూ మహిళా భద్రతకు ప్రాధాన్యినిస్తుందని సభ్యులు డెమో రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జేసీను కలిసిన విఆర్వోల సంఘం నాయకులు.



పలాస, జూలై 22, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ ను జిల్లా విఆర్వోల సంఘం నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జేసీను ఘనంగా సన్మానించారు. అనంతరం విఆర్వోల సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో విఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రగడ వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి కొర్ల శ్రావణ్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు, శ్రీనివాసరావు, విశ్వేశ్వరావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొర్ల శ్రావణ్.జిల్లా విఆర్వోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొర్ల శ్రావణ్ కుమార్ ఎంపికయ్యారు.ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక పట్ల పలాస మండల విఆర్వోలు అన్ను ప్రసాద్, చంద్రమోహన్, అప్పారావు, కాళిదాసు, వెంకటరమణ, అప్పలనాయుడు, కళ్యాణి, శారద తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సిసి రోడ్డు



కొత్తూరు, జూలై 22, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి పనులను మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ యల్ తులసీ వర ప్రసాదరావు మంగళవారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. పాలకొండ -హడ్డు బంగి ఆర్ అండ్ బి రహదారి నుండి నరసింహ దేవాలయానికి సిసి రోడ్డు వేసేందుకు పర్యాటక శాఖ ముప్పై మూడు లక్షలు రూపాయలు మంజూరు చేసింది. ఇప్పటి వరకు రోడ్డు సదుపాయం లేనందున భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సిసి రోడ్డు వేసేందుకు అక్కడక్కడ ఇబ్బందులు ఉంటే సంభంధిత రైతులతో సంప్రదించి ఎటువంటి అవాంతరాలు లేకుండా యుద్ధప్రాతిపదికన రోడ్డు పనులు ప్రారంభించినట్లు వైస్ ప్రెసిడెంట్ తెలిపారు.దేవాలయానికి రోడ్డు సౌకర్యం కలిగినందున స్వామివారిని దర్శించుకోడానికి భక్తులు పెరిగే అవకాశాలు ఉంటాయని అన్నారు.ఈ రోడ్డు వలన దేవాలయానికే కాకుండా పరిసర ప్రాంతం లో ఉన్న రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో పంచాయితీ ఇంజనీరింగ్ అధికారి దుర్గాప్రసాద్, కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు నాయుడు, లోతుగెడ్డ ఇందిరారామ్, పడాల వెంకట కృష్ణ ,కాశీబాబు, లోతుగెడ్డ పవన్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ



సార్వకోట, జూలై 22, మేజర్‌న్యూస్: సార్వకోట మండలంలో పెద్దలంబ మహా సింగి చిన్న కిట్టాలపాడు గ్రామాలలో బాబు సూరిటీ మోసం గ్యారెంటీ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాసు ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసగించారని కరపత్రాలు ముద్రించి ఇంటింటికి పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గునుపురం రామారావు మాస్టారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల శ్యాంసుందర్రావు సర్పంచులు తాడేలా రామదాసు పెద్దలంబ సర్పంచషణ్ముఖరావు రామకృష్ణాపురం సర్పంచ్ మహా సింగ్ సర్పంచ్ రంజిత్ చిన్న కెట్టలపాడు సర్పంచ్ సంధ్యారాణి వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య స్థానిక పార్టీ నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని సోషల్ ఆడిట్ అధికారులు



**మునగపాక, జులై 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో మంగళవారం జరిగిన సోషల్ ఆడిట్లో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని ప్రజా ప్రతినిధులు విమర్శించారు, మండలంలో గల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు కూర్చోవడానికి కుర్చీలు లేక నిలబడి, ఎంపీడీవో పార్కింగ్ స్టాండ్ లో వేచియున్నారు, మహిళలకు త్రాగడానికి మంచినీరు, కూర్చోవడానికి కూడా కుర్చీలు లేక ఎండలోనే నిలబడ్డారు, ఈ ఈ సోషల్ ఆడిట్ అధికారులు సాదర ఖర్చులు వేళల్లో చూపించి, ఇక్కడకు వచ్చిన మహిళలకు, ప్రజలకు సౌకర్యాలు త్రాగడానికి మంచినీరు, స్నాక్స్ కల్పించడంలో విఫల మయ్యారని అన్నారు, జనాలు ఎక్కువ చూపించడానికి గ్రామాల నుండి ఉపాధి హామీ కూలలను రప్పించారు, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ వచ్చినప్పుడు కూడా చాలామంది ప్రజాప్రతినిధులు నిలబడే ఉన్నారు.

## కేరళ మాజీ సీఎంకు ఘన నివాళి



**అరకులోయ, జూలై 22, మేజర్‌న్యూస్:** కేరళ మాజీ ముఖ్యమంత్రి వి. ఎస్.అచ్యుతానందన్ కు సిపిఎం నాయకులు వి. ఉమామహేశ్వర రావు, కిండంగి.రామారావు,పి. రామన్న,పి.బాలకృష్ణ,ఎస్. ఐసుబాబు మంగళవారం ఘన నివాళులర్పించారు.స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వి.ఎస్. అచ్యుతానందన్ 2006వ సంవత్సరము నుంచి 2011వ సంవత్సరం వరకు ప్రజలకు సేవలందించారన్నారు. మతోన్మాదం పెచ్చు మీరుతున్న ప్రస్తుత పరిస్థితులలో కామ్రేడ్ అచ్యుతానందన్ పోరాటస్ఫూర్తితో గిరిజన హక్కులు,చట్టాల అమలు కోసం,విద్య,వైద్యం అందరికీ అందే విధంగా సమ సమాజ నిర్మాణం కోసం పార్టీ సభ్యులు,సానుభూతిపరులు నిరంతరం ప్రజా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు,గిరిజనులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**సంతబొమ్మాళి, జులై 22, మేజర్‌న్యూస్:** మండలంలో మలగాం గ్రామపంచాయతీ, లక్కీ వలస లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు బుడ్డా మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీల వల్ల మహిళలు, రైతులు, ప్రజలు మోసపోయారని, చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామాలకు వచ్చే తెలుగుదేశం నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కెళ్ళి జగన్నాయకులు (గోవిందా) ,సంతబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు , ఆర్ హెచ్ పురం సర్పంచ్ ఎన్ని మన్మథరావు , మలగం సర్పంచ్ సూరద వెంకటేష్ , లక్కీ వలస సర్పంచ్ శ్రీరంగం వీరాస్వామి, కొల్లిపాడు సర్పంచ్ సవరయ్య , నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ జానకి.**



**చింతపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కె జానకి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నవరం గ్రామం లో మంగళవారం వైద్య శిబిరం నిర్వ హించారు. ఆ వైద్య శిబిరానికి హాజరైన ఆమె వివిధ రుగ్మతలతో వచ్చిన రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, అడపాదడపా కురుస్తున్న వర్షాల కారణంగా మన్య ప్రాంతంలో త్రాగునీరు కలుషితం అయ్యే అవ కాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. అదే క్రమం లో వేడివేడి పదార్థాలను మాత్రమే భుజించాలన్నారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను భుజించడం ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. చిన్న పాటి దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు ఉండగానే సమీపం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఈ సందర్భం గా ఆమె సూచించారు. ఈ వైద్య శిబిరం లో దగ్గు, జలుబు, జ్వరం తదితర రుగ్మతలతో వచ్చిన రోగులకు కళ్ళే పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని టీ బీ సూపర్వైజర్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ లు కూడ బాలయ్య, వెంకట రమణ, హెల్త్ సూపర్వైజర్ లు రాజేష్, కృష్ణవేణి, టి బి సూపర్వైజర్ సిహెచ్ ప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు సేవలు సద్వినియోగపర్చుకోవాలి

**అరకులోయ, జూలై 22, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పద్మాపురం మేజరు పంచాయతీకి చెందిన ఎండపల్లివలస కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగపరచుకోవాలని ఆ బ్యాంకు ఎండపల్లివలస బ్రాంచ్ మేనేజర్ ఎస్.రోహిన్ వెంకట్ కోరారు.తనను కలిసిన విలేకరులతో ఆయన కొద్దిసేపు మంగళవారం మాట్లాడుతూ తమ బ్యాంకు సేవలను ఖాతాదారులు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఖాతాదారుల సంఖ్యను పెంచేందుకు,డిపాజిట్లు సేకరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.బ్యాంకు లావాదేవీల విషయమై ఖాతాదారులు నేరుగా బ్యాంకుకు వచ్చి తమను సంప్రదించవచ్చని కెనరా బ్యాంక్ మేనేజర్ ఎస్. రోహిన్ వెంకట్ అన్నారు.

## తలసముద్రంలో సుపరిపాలన తొలి అడుగు...



**పోలాకి, జూలై 22, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, తలసముద్రం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి కూటమి పాలనపై ప్రజలను ప్రజాభిప్రాయాలను అడిగి తెలుసుకున్న నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన. ఈ కార్యక్రమంలో పోలాకి వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ ఖైరి భాస్కరరావు , సూరపు నారాయణదాసు , కిల్లి వేణుగోపాలస్వామి ,పండి శ్రీను ,పంగ శ్రీను ఖైరి సుందరరావు, ప్రగడ సూరిబాబు , జల్లు రామారావు ,భావన ప్రసాద్ ,పోతల రమేష్ ,మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీడనున్న" శని"వారం గ్రామ రహదారి సమస్య

**- కల సాకారానికి పునాది.**

**- పంచాయతీ ప్రజల ముఖాల్లో చిరునవ్వు**

**- "శని"వారం గ్రామానికి బీ టీ రహదారి పనులు ప్రారంభం.**

**- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.**



**చింతపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** దశాబ్దాల కాలం నాటి నుండి ప్రధాన సమస్యగా ఉన్న రహదారిని అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.. ఈ దిశగా అడుగులు వేస్తూ బీ టీ రహదారి నిర్మాణానికి పనులు ప్రారంభించింది. దీంతో దశాబ్దాల నాటి కల సాకారానికి పునాది పడింది. ఈ క్రమంలో ఆ పంచాయతీ ప్రజల ముఖాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. వివరాల లోనికి వెళితే... అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోని "శని వారం" గ్రామం ఏర్పడి సుమారు గా వందేళ్లకు పైగా అవుతోంది. చింతపల్లి మండల కేంద్రానికి సుమారు 50 కిలో మీటర్ల దూరం లో ఈ "శని వారం" గ్రామం ఉంది. అందరికీ సుపరిచితంగా ఉన్న అంజలి- శనివారం గ్రామానికి పూర్తి స్థాయిలో రహదారి సౌకర్యాలకు నోచుకోలేదు. పేరులోనే "శని" ఉన్నట్లుగా అభివృద్ధికి కూడా నోచుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ "శనివారం" గ్రామానికి పట్టిన "శని" వీడడం లేదని ఈ పంచాయతీ ప్రజలు అంటుండడం ఈ ప్రాంతీయు లు వింటూనే (అధికారులు, ప్రజా ప్రతినిధులు) ఉన్నారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు గతం లో శనివారం గ్రామాన్ని సందర్శించిన ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులు దృష్టికి పంచాయతీ ప్రజలు పలుమార్లు సమస్యను తీసుకువెళ్లి, రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వచ్చారు. రోజులు గడుస్తున్నప్పటికీ ఫలితం మాత్రం కానరాలేదు. దీంతో రోజులు గడుస్తున్నప్పటికీ శనివారం గ్రామా నికి పట్టిన "శని" మాత్రం అలాగే ఉందని ఈ ప్రాంతీయు లు నిరాశ చెందుతున్నారు. ప్రస్తుతం టెక్నాలజీ (సమాచార రంగం) లో 5 %+% సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ శనివారం గ్రామానికి బీ టీ రోడ్డు సౌకర్యం చూస్తామా? అంటూ ఈ పంచాయతీ ప్రజలు అసంతృప్తికి లోనయ్యే వారు. దేశానికి స్వాతం త్ర్యం సిద్ధించి 77 ఏళ్ల పూర్తవు తున్నప్పటికీ మండలంలోని మారు మూల పంచాయతీ అయిన అంజలి- శనివారం పంచాయతీ ప్రజలకు రహదారి సౌకర్యం కలగానే మిగిలింది. ఎంతో చరిత్ర కలిగిన మన్య ప్రాంతం లోని చింతపల్లి మండలంలో 17 పంచాయతీలు ఉండగా వాటిలో బలపం - కోరుకొండ వంటి అది మారుమూల పంచాయితీ లోను పాలకులు, అధికారులు రహదారి, రవాణా సౌకర్యాలు కల్పించారు. కానీ శనివారం పంచాయతీ ప్రజలకు మాత్రం కనీసం పంచాయతీ కేంద్రానికి వెళ్లేందుకు కూడా పూర్తి స్థాయిలో రహదారి, రవాణా సౌకర్యాలు కల్పించడంలో అటు పాలకులు, ఇటు అధి కారులు దృష్టి సారించలేదని ఈ పంచాయతీ ప్రజలు అంటున్నారు.. గడచిన కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి ఈ ప్రాంత ప్రజలు పాలకులు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకు వస్తుండగా స్పందించిన కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులు ఈ ప్రాంత రహదారి నిర్మాణానికి కొంత కృషి చేశారు. అయినప్పటికీ వర్షం కురిసిన ప్రతిసారి రహదారి కోతకు గురి కావడం, సమస్య మొదటికి రావడం పరిపాటిగా మారింది. ప్రస్తుతం కాలం లో నూ మన్య ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా శనివారం ప్రధాన రహదారి కోతకు గురై అధ్వాన్నంగా తయారైంది. వాహ నాల రాకపోకలకే గాక, కనీసం కాలినడకన ప్రయా ణాలు కొనసాగించేందుకు కూడా ఈ రహదారి సౌకర్యవంతంగా లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.వర్షాల వలన కొట్టుకు పోయిన శనివారం రహదారిని చూసిన ప్రజలు, పంచాయతీ కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారియేనా ? అంటూ నిట్టూర్చుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ , ప్రభుత్వాలు మారినా, ఎంతమంది అధికారులు వచ్చిపోతున్నా శనివారం పంచాయ తీ కేంద్రానికి మాత్రం రహదారి సౌకర్యం పెను సమస్యగానే మారిందని, ఈ ప్రాంతీయులు నిరాశ చెందుతున్నారు.

# ఎరువులు పంపిణీ

**సారవకోట, జూలై 22, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం కు 444 యూరియా డిఏపి ఎరువులు మంగళవారం రాగ సార్వకోట కుమ్మరి గుంట చోడసముద్రం సింగం వలస బొంగడపేట ఐదు గ్రామాల రైతులు వచ్చి సద్వినియోగం చేసుకున్నారని సబ్సిడీపై ఈ ఎరువులు పంపిణీ చేసినట్లు ఏవో కే సి హెచ్ వెంకటరావు మంగళవారం తెలిపారు మరలా వారం రోజుల లోపల ఎరువులు వస్తున్నాయని తెలియజేశారు.

# బదిలీ ఉద్యోగులకు సామాజిక వేత్త సన్మానం



**కొత్తూరు, జులై 22, మేజర్‌న్యూస్:** మండలం లోని ఒంద్రుజోల సచివాలయం లో పనిచేస్తున్న ఉద్యోగుల సాధారణ బదిలీల పై ఇతర ప్రాంతాలకు వెళ్ళిన సచివాలయ ఉద్యోగులను సామాజిక వేత్త బామిడి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ చిత్త శుద్ధితో ప్రజలకు సేవలకు గురింపు ఉంటుందని అన్నారు. బదిలీ ఉద్యోగులను శాలువలు తో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామాస్తులు సహకారం తో నిర్వహించడం గమనార్హం. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర ,నీటి సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ కోటేశ్వరరావు, పడాల నాగభూషణరావు,గంధవరపు కృష్ణ, రేగాన తిరుపతి రావు , జంక శంకరరావు,నిమ్మగడ్డ తేజేశ్వరరావు,శ్యామసుందర్ ,ఆదినారాయణ తదితరులు పాసల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు నేరుగా జీతాలు చెల్లించాలి



**పలాస, జూలై 22, మేజర్‌న్యూస్:** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఒక్క కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు తెలంగాణా తరహా సంస్థలో విలీనం చేసి, నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పలాస విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో మంగళవారం పలాస డివిజన్ షిఫ్ట్ ఆపరేటర్స్ తమ సమస్యలను పరిష్కరించాలని డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.గిరీశ్వరరావు,గార రాజారావు లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా షిఫ్ట్ ఆపరేటర్స్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.కొత్తగా జాయిన్ అయిన షిఫ్ట ఆపరేటర్స్ కు పాత షిఫ్ట ఆపరేటర్ జీత భత్యాలు ఇప్పించాలని కోరారు.2022 పి.ఆర్.సి. ఏరియర్స్ ఇప్పించాలన్నారు. ఏడాదికి 15 రోజులు సెలవు దినాలు ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో షిఫ్ట్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవాస్తవాలు ప్రచురిస్తే క్షమించేదిలేదు

**- నిజాలను నికార్సుగా బయటపెట్టండి**
**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం**



**పలాస, జూలై 22, మేజర్‌న్యూస్:** మీడియా ప్రతినిధులు తమ తమ న్యూస్ పేపర్ ల్లోనూ,ఛానల్ లోను అవాస్తవాలు తనపైన గాని తమ కుటుంబం పైన గాని ప్రచురించినట్లైతే ఇకపై క్షమించే ది లేదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఘాటుగా హెచ్చరించారు.కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం జరిగిన ట్రాఫిక్ అడ్వైజరి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కాశీబుగ్గ డిఎస్ పి వెంకట అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో పలాస కు ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని,అయితే ఇక్కడ సుమారు వందమందికి పైగా పాత్రికేయులు పని చేస్తున్నారని అన్నారు.సమాజ హితం కాకుండా కొంతమంది పాత్రికేయులు తమ నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తూ,పత్రిక విలువలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు సంబంధం లేని అనేక అంశాలపై తనకు,తన భర్తకు ప్రమేయం ఉందని ఉద్దేశ పూర్వకంగా రాస్తున్న వార్తలు తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారని ఆమె వాపోయారు.తాను ఇంత కాలం వీటిని సహిస్తూ వచ్చానని,తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గాని, అధికార ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా తనపై అర్ధం లేని ఆరోపణలు చేస్తూ వార్తలు పెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని,దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కాశిబుగ్గ డిఎస్ పి వెంకట అప్పారావు కు ఆమె లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక అగచాట్లు లకు గురిచేసిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పై ఆమె విరుచుకుపడుతూ బురదలో పుట్టిన మంత్రి బురద ఆలోచనలతో ఉంటారని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామిక జీవితంలోని ఒక శాసనసభ్యురాలు గా తాను ఏమైనా తప్పు చేస్తే ఫిల్టు పెట్టుకుని అడిగే హక్కు మీడియాకు,ప్రతి ప్రజాస్వామ్యానికి ఉందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.తాను మీడియా ప్రతినిధులు అందరినీ తప్పు పట్టడం లేదని కొంతమంది మీడియా ముసుగులో తప్పులను ఒప్పుగా,ఒప్పులను తప్పుగా రాస్తూ తన ప్రతిష్టకు భంగం కలిగించే ఏ ఒక్క వ్యక్తిని కూడా వదిలి పెట్టేది లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పలు సంఘటనలు ఉదాహరించారు.ఇసుక లారీలు ఆయా ఓనర్ లకు సంబంధించి స్టిక్కర్లు వేసుకొని వారి కార్యక్రమాలు కొనసాగిస్తుంటే దానికి తను భర్త వెంకన్న చౌదరి ముద్ర వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఇసుక లారీలు పై వేసుకున్న స్టిక్కర్లకు తనకు గాని,తమ పార్టీకి గాని ఎటువంటి సంబంధం లేదని ఆ లారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షులు గణేష్ కు ఎమ్మెల్యే గా తనకు ఏమైనా ప్రమేయం ఉందా అని డిఎస్ పి వెంకట అప్పారావు సమక్షంలో నిలదీశారు.వాస్తవాలను తెలుసుకోకుండా ఇష్టానుసారం వార్తలు ప్రచురించినట్లైతే క్షమించేది లేదని అని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు.

# కుక్కలు కరుస్తాయి జాగ్రత్త..!



**నరసన్నపేట, జూలై 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీ పరిధిలో, కుక్కలు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. పందులను పట్టణ వెలుపలకు తరలిస్తామన్న అధికారుల ఆదేశాలు బేకాతర చేస్తూ నరసన్నపేట పట్టణంలోని పెంపకం దారులు పెంపకం అడ్డాలను ఏర్పాటు చేశారు. స్థానిక వంశధార క్వార్టర్స్ ను ఆవాసంగా చేసుకుని పందులను పట్టణం మీదకి విడిచి పెడుతున్నట్లు స్థానికుల సమాచారం. పందుల విచ్చలవిడి సంచారంతో పట్టణంలో రోగాలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు స్పందించాలని పట్టణ ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.. తాజాగా కుక్కల వీరవిహారంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రి రహదారిపై రోగులను, ప్రయాణికులను వెంటాడుతున్న సంఘటనలు ప్రతిరోజు దర్శనమిస్తున్నాయి. ద్విచక్ర వాహనా దారులను వెంబడించి కరిచేందుకు ప్రయత్నిస్తున్నాయి. పాఠశాల విద్యార్థులకు కూడా ఈ బాధలు తప్పడం లేదు. అనేకమార్లు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నట్లు స్థానికులు తెలియజేశారు. పట్టణంలో కుక్కలు పందులు సంచారం అధికంగా ఉందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ వీటి నిర్మూలలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

# నియోజకవర్గ పునర్విభజనలో చింతపల్లి కేంద్రంగా నియోజక వర్గాన్ని ఏర్పాటు చేయాలి



**చింతపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** 2026 లో జరుగనున్న నియోజకవర్గాల పునర్విభజ న లో భాగంగా చింతపల్లి కేంద్రంగా ప్రత్యేక నియోజక వర్గాన్ని ఏర్పాటు చేయాలని చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మంగళవారం ఆయన వై కా పా నాయకులు తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడారు., చింతపల్లి ప్రాంతానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యం, భౌగోళిక అవసరా లను ఆయన వివరించారు. చింతపల్లి, జికె.వీధి, కొయ్యూ రు, రాజవొమ్మంగి మండలాల ను కలుపుతూ చింతపల్లి కేంద్రంగా నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలనే కోరుతూ బాలయ్య స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదే ప్రాంతం చింతపల్లి నియోజక వర్గంగా ఉన్నప్పటి పరిస్థితులను గుర్తుచేసిన ఆయన, అనం తరం జరిగిన పునర్విభజ నలో చింతపల్లి నియోజకవర్గం రద్దు చేసి, కొంత భాగాన్ని నర్సీపట్నం, మిగిలిన ప్రాంతా లను పాడేరు నియోజక వర్గాల్లో విలీనం చేయడాన్ని తప్పుబట్టారు.ఈ తారత మ్యంతో చింతపల్లి ప్రాంతం అభివృద్ధి చెందక, విద్య, ఆరో గ్యం, ఉపాధి రంగాల్లో వెనుక బడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి ప్రాంతం స్వాతంత్ర ఉద్యమం లో కీలక పాత్ర పోషించిందని, అల్లూరి సీతారామరాజు తో పాటు పలువురు మన్యం వీరులు ఇక్కడ పుట్టి, పోరాటాలు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం చింతపల్లిలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ఒక్కొక్కటిగా తరలి పోతుండటం పై ఆందోళన వ్యక్తం చేశారు. చింతపల్లి ప్రాంత అభివృద్ధి కోసమే మళ్లీ ఇది ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాల్సిన అవస రం ఎంతైనా ఉందని, సంబం ధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు, మేధావులు, యువత కలిసి ఈ డిమాండ్ ను కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్య క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షు డు పాంగి గణబాబు రాష్ట్ర ఎస్.టి సెల్ కార్యదర్శి జల్లి సుధాకర్, మండల వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు,వై కా పా సీనియర్ నాయకులు గంగన్న పడాల్ యువ నాయకుడు కిల్లంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నమాజ్‌లు ఆచరించేందుకు ముస్లిం మహిళలకు రేకుల షెడ్ ఏర్పాటు

**వక్ఫ్ బోర్డు సహకారంతో మజీద్ రేకుల షెడ్ నిర్మాణం**

**అందరి సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకున్న ముస్లిమ్‌లు**



**చింతపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** వక్కు బోర్డు ఆధీనంలో నిర్వహించ బడుతున్న చింతపల్లి కి చెందిన మజీద్ ఈ క్యూబా ఆవరణలో ముస్లిం మహిళలు నమాజ్ ( ప్రార్థన) లు ఆచరించేందుకు రేకుల షెడ్ (గూడు) ఏర్పాటయింది. శతాబ్ది కాలానికి పైగా చరిత్ర కలిగిన చింతపల్లి మజీద్ కు అంచె లంచెలుగా సదు పాయాలు సమకూరాయి. ఈ క్రమంలో మహిళలు నమాజ్ లు ఆచరించేందుకు స్థలం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గూడు ఏర్పాటు కాకపోవడంతో ముస్లింలు నిర్వహించుకునే ఇస్తిమా(ముస్లింలు ఏర్పాటు చేసుకునే సమావేశం), జుమ్మా (శుక్రవారం), ఈద్ (పర్వ దినా లు) నమాజ్ లలో పరదా ( పైన టెంట్, చుట్టూ గుడ్డకట్టి) ఏర్పాటు చేసుకొని నమాజ్ లు ఆచరించే పరిస్థితి ఉండేది. ఈ క్రమంలో మసీద్ వక్ఫ్ బోర్డు లో విలీనం అయిన మీదట వారి (వక్ఫ్ బోర్డు) సహకారంతో మహిళలకు శాశ్వత గూడు గా రేకుల షెడ్ ఏర్పాటయింది. దీంతో ముస్లిం మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

## విజేతలకు బహుమతులు



**ఉక్కు నగరం, జులై 22, మేజర్‌న్యూస్:** ఉక్కు సివిల్ అండ్ స్ట్రక్చర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నందు StED ES &F ఇంజనీరింగ్ ఇన్ ఛార్జ్ ఎస్ కృష్ణ బాలుడు మరియు జోనల్ సేఫ్టీ ఆఫీసర్ బయ్యే మల్లయ్య ఆధ్వర్యంలో స్టీల్ సేఫ్టీ గైడ్లైన్స్ లో పేర్కొన్న హైట్ వర్క్ రూల్స్ రెగ్యులేషన్స్ మీద పోటీలు నిర్వహించగా, విజేతలు కు హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ పసుపులేటి రవికుమార్ చేతుల మీద బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ లేబర్ బ్యూరో 2015 రిపోర్ట్ ప్రకారం ప్రాణాంతకమైన గాయాలు జరగడానికి ప్రధాన కారణం ఎతైన ప్రదేశంలో పనిచేయుచున్న కార్మికులు కిందకు పడిపోవటం వల్ల మరణం, ప్రాణాంతక గాయాలు తగులుతాయని తెలిపారు. అలా జరక్కుండా తగు జాగ్రత్తలు మరియు స్టీల్ సేఫ్టీ మార్గదర్శక సూత్రాలు లాంటి భద్రత ప్రమాణాలపై ఎప్పటికప్పుడు భద్రత విభాగం అధికారులు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా గత జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం స్ట్రక్చర్ ఇంజనీరింగ్ విభాగం కి రెండు మిలియన్ యాక్సిడెంట్ ఫ్రీ అవార్డును అందుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్,ఎరిక్ టిర్కీ , నారాయణ రావు,సుకేష్ లాల్, సుబాకర్, రమణ, జోసెఫ్, పావని తదితరులు పాల్గొన్నారు

# జగన్ అంటే నమ్మకం - చంద్ర బాబు అంటే మోసం..

**- వైసీపీ మేనిఫెస్టో అంటే భగవద్గీత కురాన్, బైబిల్, అంతా పవిత్రంగా గ్రంథాలుగా భావించే వారు....**

**- కూటమి మేనిఫెస్టో నీ పట్టించు కానీ నాథుడే లేడు...**

**: కె.కె రాజు**



**అక్కయ్యపాలెం, జూలై 22, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గ స్థాయి 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం 49 వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 49 వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు ఆధ్వర్యంలోజరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ముందుగా వార్డు స్థానిక నాయకులతో సమావేశం ఏర్పరిచి బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ ' కార్యక్రమంపై అవగాహన వార్డు నాయకులు కు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నేరుగా ప్రజల వద్దకు వెళ్లి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో వివరించారు.

ప్రజలను మోసగించడానికే అనేక మోసపూరిత హామీలు ను కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయం లో హామీ ఇచ్చారు అని, దానికి ముగ్దులై ప్రజలు కూటమి పార్టీ లకు ఓట్లు వేశారని దాని మూలంగా ప్రజలు కష్టాలు పాలవుతున్నారన్నారు.

ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి చెప్పిన దానికన్నా ఎక్కువ చంద్రబాబు ఇస్తాడని చెప్పి ప్రజలు మోసపోయరన్నారు. ప్రజలను మోసగించడం చంద్రబాబుకు అలవాటేననే అన్నారు.

ఈ కార్యక్రమంలో 49 వ వార్డు అధ్యక్షుడు అయినింటి రవి కుమార్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సేనాపతి అప్పారావు,50 వ వార్డు అధ్యక్షుడు వేణు,49 వ వార్డు నాయకులు చంద్ర మౌళి,శివ రామ్,జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కర్రి రామ రెడ్డి,వార్డు నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



**గోపాలపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** 92వ వార్డు నందమూరి నగర్,వెంకటపురం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు పాల్గున్నారు, ఈ సందర్భంగా గణబాబు ప్రతి ఇంటిని సందర్శించి,గత సంవత్సరంలో ప్రభుత్వం అందించిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ ఫలితాలను ప్రజలకు వివరించరు అడుగడుగునా ప్రజలు గణబాబు ఘనస్వాగతం పలుకుతూ మహిళలు ఆరతులు ఇచ్చి ఆశీర్వదించారు. వారియొక్క సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్త్రీలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కురపల్లి దుర్గాలమ్మ పండుగ



**పద్మనాభం, జులై 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ కురపల్లి గ్రామంలో ప్రతి ఏడాది ఆషాడ మాసంలో జరిగే అమ్మవారి పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. .అలాగే ఈ సంవత్సరం ఆషాడ మాసం చివరి మంగళవారం నాడు అమ్మవారికి తొలిసారిగా సారి కానుకలు పెట్టాలని గ్రామ పెద్దలు నిర్ణయించినారు. .గ్రామంలో ఉన్న మహిళలందరూ అమ్మవారికి వారి శక్తి మేర ఇష్టమైన నైవేద్యాలు, తిని బండారాలు, నేతి మిఠాయిలు, పూలు ,పళ్ళు , పసుపు కుంకుమ ,చీర ,గాజులు అమ్మవారి అలంకరణ పెట్టే ,మొదలగునివి భక్తులు శక్తి మేర అమ్మవారి దేవుడి ఇంటి దగ్గర నుంచి మొదలుకొని అమ్మవారు గుడి వరకు భాజా భాజంత్రీలుతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం సారే కానుకులను సమర్పించి ,భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు .ఈ కార్యక్రమం అంతా స్థానిక గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

## మేఘవరం రైతు సేవా కేంద్రంలో ఎరువులు పంపిణీ



**సంతబొమ్మాళి, జులై 22, మేజర్‌న్యూస్:** మండలంలో మేఘవరం రైతు సేవ కేంద్రంలో మరువాడ సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ఎరువులు యూరియా , డి ఏ పీ, రైతు సేవ కేంద్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుప్రియ, సెక్రటరీ తిరుపతిరావు, మాజీ సర్పంచ్ పరపటి రాజశేఖర్,మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డిస్పెన్షనరీ విస్తృత తనిఖీ



**కశింకోట, జూలై 22, మేజర్‌న్యూస్:** మండలంలోని నరసింగపల్లి వెటర్నరీ డిస్పెన్సరీ కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా. ఎం. చంద్ర శేఖర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డిస్పెన్సరీలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు,స్టాక్ పుస్తకాలు,వైద్య సేవల నమోదు వివరాలు వంటి పత్రాలను సమీక్షించారు. ప్రస్తుతం అమలులో ఉన్న థైలేరియాసిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం (సంకరజాతి పశువుల కోసం),మేకలు మరియు గొర్రెల్లో డీవార్మింగ్ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, రైతులకు సెక్స్ సార్టెడ్ వీర్యం వాడకం,ప్రయోజనాలు మరియు లభ్యతపై అవగాహన కల్పించాలని, ఎంపీజీఎన్ఆర్ఈజిస్ పథకం ద్వారా గడ్డి ఉత్పత్తి చేపట్టేలా రైతులను ప్రోత్సహించాల్సిందిగా అధికారులకు సూచించారు. డా.ఆల్ఫోన్సా జార్జ్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్,ఈ సందర్శన సందర్భంగా మాట్లాడుతూ – "డిప్యూటీ డైరెక్టర్ మార్గనిర్దేశనం ద్వారా మేము మా సేవలను మరింత సమర్థవంతంగా గ్రామీణ రైతులకు అందించేందుకు కృషి చేస్తామనిచెప్పారు. రైతులలో సాంకేతిక అవగాహన పెంపొందించడమే మా ముఖ్యలక్ష్యం" అని పేర్కొన్నారు.

## అవంతి ఆచార్యునకు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు



**భీమునిపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ ( స్వయంప్రతిపత్తి ) కలిగిన వున్న కళాశాలలో విధులు నిర్వహిస్తున్న డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్ కి జాతీయ స్థాయి అవార్డును బహుకరించారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్సీస్ ( సి. ఎస్.సీ ) భారత ప్రభుత్వం గుర్తించబడిన ప్రతినిధుల ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. విశిష్ట విద్యావేత్త, ఉత్తమ పరిశోధనలకు, యూజీ కోర్సులు డైరెక్టర్ గా సేవలందిస్తున్న ఆచార్య చంద్రశేఖర్ కి ఎక్సలెన్స్ ఇన్ లీడర్షిప్ అండ్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ అవార్డును ఉత్తమ విలువలతోకూడిన విద్యాభివృద్ధితో పాటు విద్యార్థులు బోధన సామర్థ్యాల కృషికి, భోధనా సిబ్బందిని నూతన ఆవిష్కరణలు దిశగా ప్రోత్సహిస్తున్నందుకు కృషికి గుర్తించి వీరికి ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం అభినందనీయమని అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, వివిధ భాగాధిపతులు మరియు అధ్యాపకులు చంద్రశేఖర్ ని అభినందించారు.

## పద్మనాభం మండలంలో ఆర్డీవో సుదీర్ఘ పర్యటన





**పద్మనాభం, జులై 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ సుదీర్ఘ పర్యటన చేపట్టారు. మొదటగా స్థానిక తహశీల్దార్ కె ఆనందరావుతో కలిసి శ్రీ అనంత పద్మనాభస్వామి స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ అనంత పద్మ నాభస్వామి వారి దేవాలయానికి ఉన్న చరిత్రను గురించి, మహిమను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ వారి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా సోమవారం పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదులను గురించి మరియు స్థానికంగా ఉన్న సమస్యల గురించి క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు తో కలిసి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు మరియు సిబ్బంది పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. భవిష్యత్తు లక్ష్యాల సాధనకు క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యమని అవగాహన కల్పించారు. అనంతరం సీఎంఓ ఆఫీస్ నుండి వచ్చిన ఫిర్యాదులో భాగంగా కొత్త కొవ్వాడ గ్రామానికి చెందిన సచివాలయానికి చేరుకొని, సీఎంఓ ఆఫీస్ లో ఫిర్యాదు చేసిన పొన్నకాయల రాములు ను కలిసి తనకు జరిగిన అన్యాయం గురించి చర్చించి, ఫిర్యాదులో ఉన్నటువంటి సమస్యను గురించి వెంటనే పరిష్కారం చూపాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తదుపరి బాందేపురం గ్రామానికి చేరుకుని సోమవారం పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసినటువంటి రైతులను పిలిపించి, ఏదైతే వ్యవసాయ భూమిలో సమస్య ఉన్నదో ఆ భూమిని పరిశీలించారు. దీనికోసం ఇరువురు రైతులు కూడా తమ దగ్గర ఉన్న భూమికి సంబంధించి రికార్డులను తీసుకువస్తే, వాటిని పరిశీలించాక సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె శ్యామల, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షం పడితే..బురద..ఎండఎక్కితే దుమ్ము ధూళి

### నరకయాతన పడుతున్న ప్రజలు




**పాతపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద జరుగుతున్నా ఫ్లై ఓవర్ పనులు కారణంగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు సాగిస్తున్న ప్రజలు నరకయాతన పడుతున్నారు. వర్షం పడితే.. బురదతో.. జారీ పడిపోతున్నారు. ఎండఎక్కితే దుమ్ము దూళితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతంలో ఈ మధ్య నుంచి రోడ్డుపై వాటరింగ్ చేయకపోవడంతో దుమ్ము దూళి రేగి ప్రయాణికులకు రోజు ఇబ్బంది కరంగా మారింది. ఆ ప్రాంతంలో ప్రయాణికులకు సరైన రోడ్డు సదుపాయం కల్పించకపోవడంతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా దర్శనం ఇస్తున్నాయి. ఎన్ హెచ్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి..ఎన్ హెచ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు పాతపట్నంలో జాతీయ రహదారి పూర్తిగా గాలికి వదిలేసారు. పూర్తిగా మెయింటెనెన్స్ చేయడం లేదు.. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు, రోడ్డుకు ఇరువైపులా ఇసుక,మట్టి మేటలు వేసిన తొలగించకపోవడం ఇలా చెప్పుకుంటుపోతే చాలా ఉన్నాయి. తూతూ మంత్రంగా రోడ్డు పనులు చేపట్టి కనిపించడం మానేశారు. మెయింటెనెన్స్ లేదు అమ్మవారి ఆలయం వద్ద జరుగుతున్నా ఫ్లై ఓవర్ పనులు ఎప్పటికి అవుతుందో తెలియదు.. ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు సాగిస్తున్నవారు చాలా ఇబ్బందులు పడుతున్నా ఎన్ హెచ్ అధికారులకు కనిపించడం లేదా.. వెంటనే ఆ ప్రాంతంలో రోడ్డు సదుపాయం చేపట్టి దుమ్ము దూళి రాకుండా రెండు పూటలు వాటర్ తో రోడ్డు తడపాలి లేదంటే పై అధికారులకు పిర్యాదు చేస్తాము.

# నామినేటెడ్ పోస్టుల్లో వాడ బలిజలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ రావు



**విశాఖపట్నం, జూలై 22, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు భర్తీలో వాడబలిజలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మైలపల్లి లక్ష్మణరావు అన్నారు. మంగళవారం ఫిషింగ్ హార్బర్ లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని వాడబలిజలకు కేటాయించగా కూటమి ప్రభుత్వం అగ్నికుల క్షత్రియులకు కేటాయించడం సరికాదన్నారు. మత్స్యకారుల్లో 14 ఉపకులాలు ఉన్నాయని తూర్పు గోదావరి,ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాడ బలిజలు 31 శాతం మంది ఉన్నారని జనాభా ప్రాతిపదికన చూసినట్లయితే నామినేటెడ్ పోస్టులు భర్తీలో సముచిత ప్రాధాన్యత కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తొలి నుండి వాడబలిజలు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో అర్థం కావడం లేదని అన్నారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయంలో చొరవ తీసుకొని అన్ని అర్హతలు ఉన్న తమ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి సి. అప్పారావుకు పోస్టుల భర్తీలో సముచితమైన స్థానం కల్పించాలని కోరారు. ఏపీ మెకనైజుడ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి. సి. అప్పారావు మాట్లాడుతూ అన్నీ రంగాల్లోనూ వెనుక పడ్డ వాడబలిజలకు నామినేటెడ్ పోస్టులు భర్తీలో మొండి చెయ్యి చూపడం దురదృష్టకరమన్నారు. అగ్నికులక్షత్రియులకు అన్నీ పోస్టులు కేటాయించాల్సిన అవసరం లేదని ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు స్పందించి తెలుగుదేశం పార్టీకి వెన్నంటే ఉన్న వాడబలిజలకు తగిన గౌరవం కల్పించాలని అన్యాయం జరగకుండా చూడాలన్నారు. వాడ బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కోస్టల్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బర్రి కొండబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో వాడబలిజలకు అగ్రతాంబూలం ఇవ్వగా ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా ప్రక్కన పెట్టడం దురదృష్టకరమన్నారు. అన్నీ రంగాల్లోనూ వెనుకబడ్డ వాడబలిజలను గుర్తించి అన్నింటా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు,జి. పరశు రాముడు,మున్నం బాలాజీ, జి.కామేశ్వరరావు, ఎం ఆనంద్,ఆర్ సత్యనారాయణ, జి.రాజు,,జి. అప్పడు, జి. గరగయ్య, జి. రాజేష్,కె. చిన్న, వి. యల్లారావు, ఎం. మెసేన్, ఎం. రాజ్ కుమార్, కుంజుమన్ తదితరులు పాల్గొన్నారు..

# రావుపల్లిలో ఎరువులు పంపిణీ చేసిన కూటమి నాయకులు



**గరుగుబిల్లి, జూలై 22, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులను పూర్తిస్థాయిలో సరఫరా చేయడం జరుగుతుందని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తో పాటు కూటమి నాయకులు బోను సత్య నారాయణ మాస్టారు, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ నగిరెడ్డి సింహాచలంనాయుడు,గుంట్రెడ్డి శ్రీరాములునాయుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివలు అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రం ద్వారా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు అవసర మైన డి ఏ పి,యూరియా ఎరువుల ను పంపిణీ చేశారు.అనంతరం జరి గిన సమావేశంలో కూటమి నాయ కులు సత్యనారాయణ మాస్టారు, నగిరెడ్డి సింహాచలం నాయుడు, గుంట్రెడ్డి శ్రీరాములునాయుడు, బోను శివలు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతు లకు అవసరమైన ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించిన ఘన త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బిలి శంకర్రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు బూరి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన జనసేన నాయకులు



**పూసపాటిరేగ, జూలై 22, మేజర్ న్యూస్:** మండలానికి చెందిన జనసేన నాయకుడు బాధ్యతలు స్వీకరించిన తాసిల్దారి ఎన్ వి రమణను కలిసి దుస్సలువాల్తో మంగళవారం సత్కరించారు. భూ సమస్యల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని, రెవిన్యూ పరంగా పారదర్శకంగా సేవలో అందించాలని ఈ సందర్భంగా జనసేన నేతలు కోట్ల రఘు, బాల అప్పలరాజు ఆకాంక్షించారు. కోటమి ప్రభుత్వాన్నించే సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ సంస్కరణలను కూడా చిత్తశుద్ధితో ప్రజలకు చేరే విధంగా పనిచేయాలని ఈ సందర్భంగా నేతలు తాసిల్దార్ ఎన్వి రమణకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జనసేన నేతలు రఘు, అప్పలరాజు అందించిన సూచనలను పరిగణలోకి తీసుకునే విధంగా పనిచేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తాసిల్దార్ ఎం వి రమణ హామీ ఇవ్వడంతో జనసేన నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# పురుగులు మందు తాగి ఒకరు ఆత్మహత్య



**రామభద్రపురం, జూలై 22, మేజర్ న్యూస్:**మండల పరిధిలో మిర్చి వలసజంక్షన్ వద్ద సాలూరు టౌన్ చెందినఎరకల వీధికి చెందిన పాలవలస శేఖర్ 24 సంవత్సరాలు తండ్రిఏరుకు నాయుడు పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు తన భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు చేయగా ఏఎస్ఐఆర్ అప్పారావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్



**విశాఖపట్నం, జులై 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ ఎన్.ఎస్ రాజా సుబ్రమణి మంగళవారం ఉదయం సందర్శించారు. ఆయనకు ఏ యూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు స్వాగతం పలకగా అనంతరం ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ తో కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు . ఈ సందర్భంగా వీరు పలు అంశాలపై చర్చించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధిని ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ తెలియజేశారు. త్రివిధ దళాల ఉద్యోగులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిరంతరం సేవలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ తెలియజేశారు.విశ్వవిద్యాలయంలోని మానవ వనరులను సైనిక ఉద్యోగుల అభివృద్ధికి, వారిలో విభిన్న నైపుణ్యాలను పెంపొందించడానికి వినియోగిస్తామని తెలియజేశారు. సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ తో త్రివిధ దళాలకు ఉన్న అనుభదాన్ని మరింత బలోపేతం చేస్తామని త్రివిధ దళాలలో పనిచేస్తున్న సైనిక ఉద్యోగులకు అవసరమైన విభిన్న కోర్సులను ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో అందిస్తుందని ఆచార్య రాజశేఖర్ వివరించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**అనకాపల్లి, జూలై 22, మేజర్‌న్యూస్:** బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత, అనకాపల్లి టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నగర పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా మంత్రి సవిత పూల గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.. అనంతరం పెంటకోట కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్ళేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాప్రతినిధులను పంపిస్తున్నారని పేర్కొన్నారు. పెన్షన్లు పెంపు, దీపం పథకం ద్వారా 3 సిలిండర్లు, తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం, ఆగస్టు 15 నుండి ప్రతి మహిళకు ఉచిత బస్ లాంటి ఎన్నో కార్యక్రమాలు ఈ సంవత్సరం చేశామని అన్నారు..ఈ కార్యక్రమంలో తాతబ్బాయి, నాగ జగదీష్, కార్పొరేటర్లు రౌతు శ్రీనివాస్, మాదంశెట్టి చినతల్లి నీలబాబు గంటా నూకరాజు గారు,కోటిని బాలాజీ, వేగి పరమేశ్వర రావు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదంకలంలో పొలం పిలుస్తుంది



**సీతానగరం, జూలై 22, మేజర్ న్యూస్:** మండలంలోని పెదంకలంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో బాగంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు కౌలు కార్డు చేసుకోవాలని ఇప్పటివరకు 319 కౌలు కార్డు లు అలాగే చేయాల్సినవి 435 కార్డులుఉన్నాయని తెలపటం జరిగింది,అలాగే ఎరువులకు సంబంధించి ఇప్పటివరకు రైతు సేవ కేంద్రాలు ద్వారా యూరియ430 మెట్రిక్ టన్నులు, డి. ఏ.పి265 మెట్రిక్ టన్నులు ఇప్పటివరకు సరఫరా చేయటం జరిగింది, అన్నదాత సుఖీభవ సంబంధించి లబ్ధిదారుల జాబితా ప్రకారం రైతులకు త్వరలో జమ అవుతుందని తెలపటం జరిగింది. ముఖ్యముగా పంట బీమా కి సంబంధించి వరి పంటకు ఎకరాకు 800/- రూపాయలు భీమ కవరేజ్ 40,000/-, ప్రత్తి పంటకు ఎకరాకు 1923/- రూపాయలు,భీమ కవరేజ్ 38000/-, మొక్కజొన్న పంట ఎకరాకు 334/-రూపాయలు,భీమ కవరేజ్ 33,400/-, అరటిపంటకుఎకరాకు3036/-రూపాయలు,భీమ కవరేజ్ 60000/- చెల్లించాలవలసిందిగా రైతులు కి తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలగా శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఆఫీసు సభార్డినేట్ నిర్మలకు ఘన సన్మానం



**గరుగుబిల్లి, జూలై 22, మేజర్ న్యూస్:**మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా కురుపాం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంకు బదిలీపై వెళ్లిన రామిశెట్టి నిర్మలకు మంగళ వారం కార్యాలయ సిబ్బంది ఘనం గా సన్మానించారు.ఈసందర్భముగా ఆఫీసు సబార్డినేట్ రామిశెట్టి నిర్మల కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో పాటు కార్యాలయ సిబ్బంది గుణశేఖర్, బెంకిలి శ్రీనువాసరావు,గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్, అలజంగి శ్రీకాంత్, గంట విజ యలక్ష్మి,డాకోజు సూర్యప్రభాకర్, తదితరులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీ ఓ పైడితల్లి మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ లు తప్పవని అయితే పని చేసిన సమయంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని పేర్కొన్నారు.ఈకార్యక్ర మంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్, పెద్దూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పా రావు, కార్యాలయ సిబ్బంది గంట రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వరరాగ ప్రవాహంగా సినీ గీతాలాపన



**విశాఖపట్నం, జులై 22, మేజర్‌న్యూస్:** పలువురు సీనియర్ గాయని గాయకులతో ఆ పాత మధురాలను శ్రవణానందముగా ఆలపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రముఖ గాయకులు పెమ్మరాజు రామ్ సమర్పణలో నూకల ప్రభాకర్ పర్యవేక్షణలో ఎం వి ఆర్ ఈవెంట్స్ నిర్వహించిన కార్యక్రమం రక్తి కట్టించింది. కళా రంగ ప్రముఖులు ఫణి స్వామి, సన్ మూర్తి, రామ నర్సింహం తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సీనియర్ గాయని మణులు గంటి ఉష, సివి రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, అంబికల గళ సహకారంతో గాయకులు శ్రీనివాస్, ప్రభాకర్, రామనరసింహం, నాగేశ్వరరావు తదితరులు ఆపాత మధురాలను వినిపించారు. కార్యక్రమంలో వర్రే నాంచారయ్య, బయ్యా శ్రీనివాస్, రూప వాణి, మంజుల, మూర్తి తదితరులు పాల్గొన్నారు.